నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దిన పత్రిక
RNI - TELTEL/2023/87644


**నీలగిరి నిత్యపద్యం**
ఆటవెలది

స్కందమాత పేర సంతోష పెట్టగా
అభయముద్రతోడ యాదరించి
కోరుకున్నయట్టి కోరికలన్నియు
తీర్చునంట మనకు తీరుతీరు

మీ
విజయప్రసాద్ నలుమాసు
కవి,తెలుగు బోధకులు

---

## విజయ దశమి శుభాకాంక్షలు

మిత్రులకు,కుటుంబ సభ్యులకు,ప్రింట్,ఎలక్ట్రానిక్ మిత్రులకు,సామాజిక కార్యకర్తలకు,వివిధ పార్టీల నేతలకు,అధికారులకు,ప్రజా ప్రతినిధులకు,మహిళలకు విజయ దశమి (దసరా) పర్వదిన పండుగ శుభాకాంక్షలు...ఈ పండుగ మనందరిలో ఆత్మీయ అనురాగాలను,ఆనందాలను, ఆరోగ్యాన్ని,ఆయుష్ ను, విజయాలను చేకూర్చాలని కోరుకుంటూ

(నీలగిరి ఎక్స్‌ప్రెస్):
దిన పత్రికఎడిటర్





సంచిక : 174 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | గురువారం | 2-10-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00




# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులక తీపివార్త

- 3శాతం డీఏ పెంపునకు కేబినేట్ ఆమోదం

**న్యూఢిల్లీ ,**
ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం శుభవార్త చెప్పింది. దీపావళి కానుకగా కరవు భత్యాన్ని 3 శాతం పెంచేందుకు కేంద్ర క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఈ మేరకు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం వెల్లడించారు. ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ (ఆం)ను కేంద్రం సవరిస్తూ ఉంటుంది. పెరుగుతున్న నిత్యావసర ధరలకు పరిహారంగా ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ కరవు భత్యాన్ని అందజేస్తారు. 3శాతం పెంపు నిర్ణయంతో 55 శాతంగా ఉన్న డీఏ 58 శాతానికి చేరనుంది. 49 లక్షలమంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 69 లక్షల మంది పింఛనుదారులు లబ్ది పొందనున్నారు. ఇదిలాఉంటే.. దసరా, దీపావళి సందర్భంగా రైల్వే ఉద్యోగులకు బోనస్ చెల్లించేందుకు కేంద్ర క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. 78 రోజుల వేతనాన్ని 'ఉత్పాదకతతో ముడిపడిన బోనస్' (ఖఒః) రూపంలో చెల్లించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో మొత్తం 10.91 లక్షల మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూరనుంది. -మిగతా 2 లో

# పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో హింస

- పోలీస్ కాల్పుల్లో పదిమంది దుర్మరణం


2 లో



# మల్లికార్జున ఖర్గేకు అస్వస్థత

- ఆస్పత్రిలో చేరిక.. నిలకడగా ఆరోగ్యం

**బెంగళూరు**
కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే (83) స్వల్ప అస్వస్థతతో బెంగళూరులోని ఎంఎస్ రామయ్య ఆసుపత్రిలో బుధవారం చేరారు. ఆయన గుండెకు పేస్‌మేకర్ అమర్చాలని వైద్యులు సూచించారని ఖర్గే కుమారుడు ప్రియాంక్ ఖర్గే వెల్లడించారు. తన తండ్రి ఆరోగ్యం నిలకడగా ఉందని సామాజిక మాధ్యమం 'ఎక్స్' లో తెలిపారు. 'ఖర్గేకు జ్వరం, కాలు నొప్పి కారణంగా మంగళవారం నాడు ఆసుపత్రిలో చేర్చాం. ఆయన ఆరోగ్యం నిలకడగా ఉంది. ఆందోళన పడాల్సిన పని లేదు. వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు' అని కాంగ్రెస్ నేత ఒకరు తెలిపారు. ఖర్గే ఇటీవల పాట్నాలో జరిగిన సీడబ్ల్యూసీలో పాల్గొన్నారు. మంగళవారం బెంగళూరులో పార్టీ కార్యక్రమాల్లో -మిగతా 2 లో

# నేషన్ ఫస్ట్
# ఆర్ఎస్ఎస్ నినాదం

## దేశ సేవలో ఎప్పుడు ముందే

- ఆర్ఎస్ఎస్ ఒక సంస్థ కాదు.. ఒక నిర్మాణాత్మక శక్తి
- శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోడీ వెల్లడి

**న్యూఢిల్లీ**
భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా ఉన్న భారతదేశానికి చొరబాటుదారుల నుంచి ముప్పు పొంచి ఉందని ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. వీరి వల్ల అంతర్గత భద్రతతోపాటు మత సామరస్యం ఆపదలో పడే అవకాశం ఉందన్నారు. బుధవారం న్యూఢిల్లీలో బీఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.100 నాణెంతోపాటు పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేశారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ సేవలను ఈ సందర్భంగా ప్రశంసించారు. ఆర్ఎస్ఎస్ అనేది ఒక సంస్థ కాదని.. వ్యక్తిత్వ వికాసం ద్వారా దేశ నిర్మాణం కోసం పాటు పడే శక్తి అని అభివర్ణించారు. నేను అనే అహాన్ని వీడి.. -మిగతా 3 లో








పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు, శ్రేయోభిలాషులకు
**విజయదశమి శుభాకాంక్షలు**

నేడు విజయదశమి సందర్భంగా పత్రిక కార్యాలయానికి సెలవు. కావున రేపు (శుక్రవారం) పత్రిక వెలువడదు. పునర్దర్శనం శనివారం.



# నేడు మద్యం, మాంసం దుకాణాలు బంద్

- ఒకరోజు ముందే మద్యం దుకాణాల ముందు క్యూ

**హైదరాబాద్,**
తెలంగాణ రాష్ట్రంలోని నగరాలు, పట్టణాలు, పల్లెల్లో దసరా పండుగ శోభ సంతరించుకుంది. పండగ నిర్వహించుకునేందుకు నగరాలు, పట్టణాల నుంచి ప్రజలు సొంత ఊర్లకు చేరుకుంటున్నారు. అయితే ఈ ఏడాది దసరా పండుగగాంధీ జయంతి రోజే వచ్చింది. గాంధీ జయంతి రోజున మద్యం, మాంసం దుకాణాలను రాష్ట్ర ప్రభుత్వం మూసివేస్తుంది. దీంతో పండగ వేళ మద్యం ప్రియులకు షాక్ తగిలినట్లు అయ్యింది. అయితే ఈ సమస్యకు ముందే మేల్కొన్న జనం బుధవారమే మద్యం -మిగతా 3 లో

# బీసీ హక్కుల కోసం బీఆర్ఎస్ ఉద్యమించాలి

- వచ్చేయేడు లక్షమందితో బతుకమ్మ నిర్వహిస్తా
- స్థానిక ఎన్నికలపై గందరగోళం తొగించాలి: కవిత


9 లో

# కేంద్ర కేబినేట్ కీలకనిర్ణయం

- 57 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు నిర్ణయం
- ఏపీలో నాలుగు,తెలంగాణకు నాలుగు మంజూరు

**న్యూఢిల్లీ,**
ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో భాగంగా.. దేశవ్యాప్తంగా 57 నూతన కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో తెలంగాణకు నాలుగు, ఆంధ్రప్రదేశ్‌కు నాలుగు కేంద్రీయ విద్యాలయాలను మంజూరు చేసింది. వీటి నిర్మాణానికి కేంద్రం రూ.5,863 కోట్లు కేటాయించినట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్‌లో.. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మంగ సముద్రం, .కుప్పం మండలంలోని బైరుగానిప్లలె, .శ్రీకాకుళం జిల్లాలోని -మిగతా 9 లో








# జూబ్లీహిల్స్ ఎన్నికపై సీఎం రేవంత్ కసరత్తు

- సీఎంతో మంత్రులు, పీసీసీ చీఫ్ భేటీ
- గెలుపు గుర్రాల అవకాశాలతో జాబితాకు సీఎం ఆదేశం

**హైదరాబాద్,**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించిన కసరత్తును కాంగ్రెస్ పార్టీ ప్రారంభించింది. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌తో పాటు జూబ్లీహిల్స్ ఎన్నిక షెడ్యూల్ కూడా వస్తుంది కాబట్టి.. కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థి ఎంపికపై ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగానే ఈరోజు ఉదయం సీఎం రేవంత్ రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ భేటీ అయ్యారు. ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికల అభ్యర్థులతో పాటు జూబ్లీహిల్స్ అభ్యర్థిపై చర్చ జరిగింది. ఈ నెల 6న ఏఐసీసీలో స్క్రీనింగ్ కమిటీ సమావేశం జరగనుంది. ఈ నేపథ్యంలో స్క్రీనింగ్ కమిటీ సమావేశంకు ముందే అభ్యర్థుల ఎంపికను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు.జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థి ఎంపికపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. దీనిపై నివేదిక ఇవ్వాలని ముగ్గురు మంత్రులకు ఆయన సూచించారు. తాజా రాజకీయ పరిస్థితులను వివరిస్తూ.. నివేదికలో అభ్యర్థుల పేర్లు, వివరాలు ఉండాలని -మిగతా 9 లో



# తెలంగాణలో శాంతి భద్రతలకు పెద్దపీట

- సమర్థంగా స్థానిక ఎన్నికల నిర్వహణ
- సాంకేతికతను ఉపయోగించుకుని వెళతాం
- ఖాళీల భర్తీని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళతా
- నూతన డీజీపీగా బాధ్యతలు చేపట్టిన శివధర్ రెడ్డి

**హైదరాబాద్ -అక్టోబర్ 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని నూతన డిజిపిగా బాధ్తయలు స్వీకరించిన శివధర్ రెడ్డి తెలిపారు. మాకు బలమైన జట్టు ఉంది. క్షేత్రస్థాయిలో సాంకేతికతను వినియోగించుకుంటాం అన్నారు. రాష్ట్రంలో పోలీసు శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరగా భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతామని నూతన డీజీపీ శివధర్ రెడ్డి -మిగతా 9 లో




**రమావత్ రవీంద్రకుమార్**

నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు




# నేషన్ ఫస్ట్ ఆర్ఎస్ఎస్ నినాదం

(మొదటి తరువాయి)

మనం అనే సామూహిక భావన వైపు నడిపించే ప్రయాణమే ఆర్ఎస్ఎస్ అని వివరించారు. ఆర్ఎస్ఎస్‌కు అనేక అనుబంధ సంస్థలు ఉన్నా.. వాటి అంతిమ లక్ష్యం ఒక్కటేనని.. జాతీయతే అగ్రస్థానమని స్పష్టం చేశారు. అంతేకాకుండా ఈ అనుబంధ సంస్థల మధ్య వైరుధ్యాలు ఉండవని పేర్కొన్నారు. సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ హెడ్గేవార్ దేశ నిర్మాణంతోపాటు స్వాతంత్య్ర పోరాటం కోసం ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా మోదీ గుర్తు చేశారు. ఇక స్వాతంత్య్రం అనంతరం ఆర్ఎస్ఎస్‌పై అనేక దాడులు జరిగాయని.. వాటన్నింటినీ తట్టుకుని నిలబడిందని ప్రధాని మోదీ తెలిపారు. శతాబ్ది ఉత్సవాలు జరుపుకొంటున్న ఆర్ఎస్ఎస్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పేదల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు ఆర్ఎస్ఎస్ కృషి చేస్తోందన్నారు. అసత్యంపై సత్యం, అన్యాయంపై న్యాయం, అధర్మంపై ధర్మం గెలుస్తుందన్నారు. 'నది తన ప్రవాహంతో అనేక భూముల్లో పచ్చదనం పెంచుతుంది.

నదీ ప్రవాహంలా ఆర్ఎస్ఎస్ కూడా ప్రజలకు సేవ చేస్తోంది. విద్య, వైద్యం, రైతులకు అనేకవిధాలుగా సంఘ్ సేవలు అందిస్తోంది. మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తోంది. ఆర్ఎస్ఎస్ చేసే ప్రతి పనిలో నేషన్ ఫస్ట్ అనేది కన్పిస్తోంది. గతంలో సంస్థ స్ఫూర్తిని అణచివేసేందుకు తప్పుడు కేసులు బనాయించడం, నిషేధించడం వంటి అనేక ప్రయత్నాలు జరిగాయి. అయినా ఆర్ఎస్ఎస్ అన్నింటినీ తట్టుకొని నిలబడింది' అని మోదీ పేర్కొన్నారు. అనేక సవాళ్లు ఎదుర్కొన్నప్పటికీ ఈ సంస్థ నేటికీ బలంగా నిలబడిందన్నారు. అవిశ్రాంతంగా దేశానికి, సమాజానికి సేవ చేస్తోందన్నారు. వారి ప్రయత్నాలు దేశంపై ఉన్న భక్తి, త్యాగం, నిబద్ధతకు నిదర్శనమన్నారు. తాజాగా విడుదల చేసిన రూ.100 నాణెంపై ఓవైపు జాతీయచిహ్నం.. మరోవైపు భారతమాత చిత్రం ఉంటుందన్నారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో మన కరెన్సీపై భరతమాత ఉండటం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. మరోవైపు ఈ ఏడాది స్వాతంత్య్ర దినోత్సవం సందర్భందా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతీయులను చొరబాటుదారుల నుంచి రక్షించేందుకే డెమొగ్రఫిక్ మిషన్ చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించిన సంగతి తెలిసిందే.అదీకాక వచ్చే ఏడాది బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో వరుసగా మరోసారి పాలనా పగ్గాలు చేపట్టాలని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అడుగులు వేస్తున్నారు. ఆ క్రమంలో ముస్లింలు అధికంగా ఉన్న బంగ్లాదేశ్ నుంచి ఓట్ల కోసం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ చీఫ్ మమతా బెనర్జీ చొరబాటుదారులను ప్రోత్సహిస్తున్నారని ప్రధాని మోదీ గతంలో విమర్శించిన విషయం విదితమే

# పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో హింస

## పోలీస్ కాల్పుల్లో పదిమంది దుర్మరణం



**న్యూఢిల్లీ**

పాక్ ఆక్రమిత కశ్మీర్ లో జరుగుతోన్న నిరసనలు హింసాత్మకంగా మారాయి. పాక్ బలగాలు జరిపిన కాల్పుల్లో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. మంగళవారం మరో ఇద్దరు చనిపోయారు. దీంతో పదిమంది మృత్యువాతపడ్డారు. దీంతో ప్రభుత్వంపై ఆందోళనకారులు విరుచుకు పడ్డారు. పాక్ తీరును ఎండగట్టారు. బాఘ్, ముజఫరాబాద్, మిర్‌పుర్ ప్రాంతాల్లో ఈ మరణాలు చోటుచేసుకున్నాయని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. అవామీ యాక్షన్ కమిటీ నేతృత్వంలో కొన్నిరోజులుగా పీవోకేలో నిరసనలు జరుగుతున్నాయి. పాక్ ప్రభుత్వం దశాబ్దాలుగా తమను రాజకీయంగా, ఆర్థికంగా అణగ దొక్కుతోందని నిరసనకారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. 70 ఏళ్లకుపైగా పీవోకేలోని ప్రజలకు ప్రాథమిక హక్కులు కూడా కల్పించలేదని వాపోయారు. పీవోకేలో మౌలిక సంస్కరణలు తీసుకురావాలని.. తమ 38 డిమాండ్లను అమలుచేయాలని డిమాండ్ చేస్తూ షటర్–డౌన్.. వీల్–జామ్ పేరుతో అవామీ యాక్షన్ కమిటీ ఈ ఆందోళనలకు పిలుపునిచ్చింది.? ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు తీవ్రమవుతుండడంతో ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పాక్ ప్రభుత్వం పెద్ద సంఖ్యలో బలగాలను మోహరించింది. ఇంటర్నెట్‌ను నిలిపివేసింది. ఈ నిరసనలతో మార్కెట్లు, దుకాణాలు, రవాణా సేవలు నిలిచిపోయాయి. ఈ ఉదయం ఆందోళనకారులు రాళ్లు రువ్వారు. తమను అడ్డుకునేందుకు బ్రిడ్జిలపై ఉంచిన షిప్పింగ్ కంటైనర్లను నదిలోకి నెట్టేశారు. ఈ క్రమంలోనే కాల్పులు జరిగాయి.

# కేంద్రప్రభుత్వ ఉద్యోగులక తీపివార్త

(మొదటి తరువాయి)

ఈ డీఏ పెంపుతో పాటు క్యాబినెట్ మరికొన్ని నిర్ణయాలు తీసుకుంది. రూ.5,863 కోట్లతో 57 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. అలాగే రూ.11,440 కోట్లతో పప్పుధాన్యాల స్వయం సమృద్ధికి ఆమోదం ఇచ్చింది.




# మల్లికార్జున ఖర్గేకు అస్వస్థత

(మొదటి తరువాయి)

పాల్గొనడంతోపాటు, ఉత్తర కర్ణాటకలో భారీ వరదలు, పంట నష్టం బాధితులను ఆదుకోవాలని కర్ణాటక ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర సాయానికి లేఖ రాస్తానని కూడా చెప్పారు. ఈ క్రమంలో ఆయన అస్వస్థతకు గురయ్యారు. ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న ఖర్గేను ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పరామర్శించారు. గురువారం నాడు ఆయన ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉంది.

# నేడు మద్యం, మాంసం దుకాణాలు బంద్

(మొదటి తరువాయి)

షాపుల ముందు బారులు తీరారు.2న హైదరాబాద్ నగరవ్యాప్తంగా మద్యం, మాంసం దుకాణాలు బంద్ కావడంతో.. సిటీలోని వైన్ షాపుల వద్ద రద్దీ పెరిగింది. నగరంలో ఎక్కడ చూసినా మాంసం, మద్యం దుకాణాలు జనాలతో కిక్కిరిసి పోయాయి. గాంధీ జయంతి ఎఫెక్ట్‌తో.. మంగళవారం ఒక్కరోజే రూ.270 కోట్ల వ్యాపారం జరిగినట్లు సమాచారం. బుధవారం రూ.300 కోట్ల సేల్స్ పెరగవచ్చని ఎక్సైజ్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. మద్యం వ్యాపారులు భారీ స్టాక్‌తో సేల్స్‌కు రెడీ అయ్యారు. దీంతో వైన్ షాపులు, లిక్కర్ మార్టుల వద్ద మందుబాబుల కోలాహలం నెలకొంది. ఈ నేపథ్యంలో మద్యం దుకాణాల ముందు క్యూలైన్లలో మందు బాబులు హల్ చల్ చేస్తున్నారు.

## 2025 అక్టోబర్ 2, గురువారం తెలుగు పంచాంగం




**మాసం - పక్షం**
ఆశ్వయుజ మాసం, శుక్ల పక్షం

**తిథి**
దశమి: Oct 1 7:01 PM Oct 2 7:11 PM
ఏకాదశి: Oct 2 7:11 PM Oct 3 6:33 AM

**నక్షత్రం**
ఉత్తరాషాఢ: Oct 1 8:06 AM Oct 2 9:13 AM
శ్రవణ: Oct 2 9:13 AM Oct 3 9:34 AM

**శుభ సమయాలు**
బ్రహ్మ ముహూర్తం: 4:34 - 5:22 AM
అభిజిత్ ముహూర్తం: 11:41 AM - 12:29 PM
అమృతకాలం: 11:00 PM - 12:37 AM

**అశుభ సమయాలు**
రాహుకాలం: 1:34 -3:03 PM
యమగండం: 6:10 - 7:39 AM
గుళికా: 9:07 10:36 AM
దుర్ముహూర్తం: 10:07 - 10:54 AM; 2:51 - 3:38 PM
వర్జ్యం: 1:17 - 2:54 PM

## ఎస్సీలకు న్యాయం చేయాలంటూ తహసిల్దార్‌కు వినతి



**అడవిదేవులపల్లి, అక్టోబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మండలంలోని ఎస్సీలకు రిజర్వేషన్ విషయంలో అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ ఎస్సీ నాయకులు బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. మండలంలోని 13 గ్రామపంచాయతీల్లో ఒక్క ఎస్సీ రిజర్వేషన్ కూడా రాలేదని, ఐదు ఎంపీటీసీల్లో ఒక్క ఎంపీటీసీ స్థానమూ ఎస్సీ రిజర్వేషన్ కింద కేటాయించలేదని పేర్కొన్నారు. కనీసం రెండు గ్రామపంచాయతీలు, ఒక ఎంపీటీసీ స్థానాన్ని ఎస్సీ రిజర్వేషన్ కింద కేటాయించాలని కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో కలకొండ పెదరామయ్య, పెరుమాళ్ళ శ్రీనివాస్, బొజ్జ ఆనోకు, మండల సైదులు, రేగులగడ్డ ఆంజనేయులు, బైరం సైదులు, చేనేని మట్టయ్య, చేనేని బిక్షం, మద్దెల అనిల్, బైరం లింగయ్య, పెద్ద ముత్తయ్య, మిట్ట గడపల ప్రసాద్, బొల్లంపల్లి చిన్ని, రావులపాటి ఆనంద్, హరి నారాయణ, చేనేని రాంబాబు, తాళ్లపల్లి నాగేష్, తాళ్లపల్లి సురేష్, తాళ్లపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.






## కరింనగర్ మారుతీనగర్‌లో 69 తలలతో దుర్గామాత ప్రత్యేకంగా

## మహిషాసుర మర్దినిగా దర్శనమిచ్చిన దుర్గామాత



**ఎలిగేడు, అక్టోబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో ఏర్పాటు చేసిన మండపంలో దుర్గామాత మహిషాసుర మర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ పూజారి సుజిత్ వేదమంత్రోచనాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజిస్తే కోరిన కోర్కెలు తీరుతాయని పండితులు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో దుర్గామాత మాల దీక్ష పరులు, చిన్నారులు ఆటపాటలతో సందడి చేశారు. గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.

## మెదక్ జిల్లా డీఎస్సీడీవో గా పదవి బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి నెల్లూరి సింధు...

### ఘన స్వాగతం పలికిన మినిస్టీరియల్ సిబ్బంది.



**మెదక్, అక్టోబర్ 1(నీలగిరి ఎక్స్ ప్రెస్** : షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మెదక్ జిల్లా డీఎస్సీడిఓ గా శ్రీమతి నెల్లూరి సింధు పదవి బాధ్యతలు స్వీకరించారు. బుధవారం మెదక్ జిల్లా కార్యాలయానికి వచ్చిన శ్రీమతి సింధు కు మినిస్టీరియల్ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ మన్నె సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ మామిళ్ల సత్యనారాయణ మరియు కార్యాలయ సిబ్బంది డీఎస్సీడీవోకు పూల బొకేతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రూప్1ఆఫీసర్ డిఎస్సిడిఓ హోదాలో మెదక్ కి రావడం సంతోషదాయకమన్నారు. జిల్లాను ప్రగతి పథంలో పయనింప చేస్తామని వారు తెలిపారు.జిల్లాలో మంచి విజయాలు సాధించాలనే ఆకాంక్షతో పాటు మరియు దూరదృష్టి సానుకూల మార్పులు వస్తాయన్న నమ్మకముందనీ వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ఎసి డీఎస్సీడీవో గా వ్యవహరించిన విజయలక్ష్మి, ఏఎస్డబ్ల్యూఓ లింగేశ్వర్ తో పాటు మన్నే సత్యనారాయణ, మామిళ్ళ సత్యనారాయణ జూనియర్ అసిస్టెంట్లు నికిత, రవీందర్, హెచ్డబ్ల్యూఓ లు శ్రీనివాస్, సంతోష్ కుమార్, ఆర్ఏ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా ఉంటానన్న మహేందర్



**కందుకూర్, అక్టోబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండలంలోని ముచ్చర్ల గ్రామంలో బీజేవైఎం రాష్ట్ర ఫోర్స్ సెల్ కన్వీనర్ ఊటు మహేందర్, గ్రామస్థుడు కమ్మరి వెంకటేష్‌కు సొంత ఇంటి నిర్మాణానికి అవసరమైన 50 బస్తాల సిమెంట్ (రూ.20,000 విలువ) అందజేశారు. ప్రస్తుతం నడుస్తున్న నిర్మాణానికి, రాబోయే స్లాబ్ పనులకు సహాయం చేశారు.ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ"ముచ్చర్ల గ్రామపంచాయతీ ప్రజలకు, యువతకు, విద్యార్థులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను. 16 సంవత్సరాలుగా గ్రామ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తున్నాను. దేవాలయాలు, పాఠశాలలు, పేద కుటుంబాలకు అవసరమైన సహాయాన్ని అందించాను. ఏ అవసరం వచ్చినా ముందుంటాను" అని తెలిపారు.

## దుర్గామాతను దర్శించిన మాజీ ఎమ్మెల్యే మధూకర్



**కమాన్‌పూర్, అక్టోబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ కమాన్‌పూర్ మండలంలోని జూలపల్లి, సుభాష్‌నగర్, కిష్టంపల్లె, బాపూజీ నగర్, గుండారం, రాజేంద్రనగర్ ప్రాంతాల్లో ప్రతిష్ఠించిన దుర్గామాతలను దర్శించుకున్నారు. హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజలందరూ అమ్మవారి దీవెనలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా చత్రపతి శివాజీ యువసేన, భవాని యూత్ సభ్యులు, ఆలయ నిర్వాహకులు మధూకర్‌ను శాలువాతో సన్మానించారు.

## క్రీడాకారులకు 50 వేల రూపాయల చేయూత



**వెల్దండ, అక్టోబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** విజయదశమి సందర్భంగా లింగారెడ్డిపల్లి గ్రామంలో క్రీడాకారులకు చేయూతగా కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్ రూ.50,000, మాజీ ఉపసర్పంచ్ ఎండి అలీ రూ.50,000, నాయకుడు ఎండి అన్వర్ పాషా రూ.20,000 విరాళం అందించారు. ఈ సందర్భంగా ఎల్‌పీఎల్ క్రికెట్ టోర్నమెంట్‌ను మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, ఎండి అలీ, అన్వర్ పాషా ప్రారంభించారు.క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని భూపతిరెడ్డి సూచించారు. క్రీడాకారులకు చేయూతనందిస్తున్న నాయకులను అభినందించారు. కార్యక్రమంలో హనుమత్ రెడ్డి, కొప్పు శ్రీను, షాబుదిన్, ప్రదీప్, ప్రశాంత్, రవి, లాజర్, కృష్ణయ్య, శేఖర్, స్వామి శ్రవణ్, రఫీ, జాంగీర్, నిజాం తదితరులు పాల్గొన్నారు.

## రావిరాల చెరువు సమస్యలపై స్పందించిన నరసింహారావు



**తుక్కుగూడ, అక్టోబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మహేశ్వరం మండల కేంద్రంలోని రావిరాల పెద్ద చెరువును రాష్ట్ర మత్స్యకారుల సెక్రటరీ పాశం నరసింహారావు సందర్శించారు. చెరువు అలుగు వెళ్లడంతో, బయటికి వచ్చే సమయంలో చెత్త పేరుకుపోయి స్థానికులకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని ఆయన తెలిపారు. సూరంగుట్ట ఎల్లమ్మ తల్లి దేవాలయానికి వెళ్లే దారి పూర్తిగా బంద్ కావడం వల్ల భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యలను మత్స్యకారుల రాష్ట్ర అధ్యక్షుడు మెట్టు సాయికుమార్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని నరసింహారావు తెలిపారు. చెరువును సందర్శించిన నాయకులలో పాండురంగారెడ్డి, గోనెమోని బాలరాజ్, గుంటి వెంకటేష్, గడ్డం బాలేష్, గడ్డం యాదయ్య, పాశం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వృద్ధుల సంక్షేమానికి ప్రత్యేక కమిషన్ అవసరం



**గోదావరిఖని, అక్టోబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సుప్రభాత్ టౌన్‌షిప్ కొర్రెములలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ (టాస్కా) ఆధ్వర్యంలో 35వ అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం అధ్యక్షుడు బంగారి రాజయ్య నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. వృద్ధులైన జె.కొమురయ్య, ఎస్.సత్యనారాయణలను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా టాస్కా కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ 1991 అక్టోబర్ 1 నుంచి ఐక్యరాజ్యసమితి ప్రతిపాదన మేరకు ప్రపంచవ్యాప్తంగా వయోవృద్ధుల దినోత్సవం జరుపుతున్నామని, వృద్ధులు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని, తగిన ఆహారం, వ్యాయామం, నిద్ర అవసరమని సూచించారు. తెలంగాణలో దాదాపు 40 లక్షల మంది వృద్ధులు ఉన్నారని, వారిలో చాలామంది ఆదరణ లేక బాధపడుతున్నారని తెలిపారు.వృద్ధుల సంక్షేమానికి ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని, ప్రతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి నియమించాలని, గ్రామ స్థాయిలో మనో వికాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఆరోగ్య భీమా, రాయితీలు, ఉచిత వైద్యం వంటి సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో కొట్టే మల్లయ్య, ఎం.రాజనర్సు, సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, ఏ.ప్రభాకర్, చుక్కల నర్సయ్య, హరనాథ్, ప్రతాప్ సింగ్, సర్జిత్ సింగ్, బంగారి మల్లయ్య, టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువుగా మారిన క్రీడా ప్రాంగణం



**సైదాపూర్, అక్టోబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
హుస్నాబాద్ నియోజకవర్గంలోని సైదాపూర్ మండల ఆరెపల్లి గ్రామంలో యువత కోసం ఏర్పాటు చేసిన తెలంగాణ క్రీడా ప్రాంగణం భారీ వర్షాలతో నీటమునిగింది. గత ప్రభుత్వ హయాంలో రూ.2 లక్షల వ్యయంతో నిర్మించిన ఈ మైదానం ప్రతి వర్షాకాలంలో చెరువుగా మారుతుండటంపై గ్రామ యువకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆడుకోవడానికి ఏర్పాటు చేసిన మైదానం నిరుపయోగంగా మారుతుండటంతో, తగిన మౌలిక సదుపాయాలు కల్పించి సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

# ప్రజల ఆయురారోగ్యానికి ఆకాంక్షించిన మంత్రి శ్రీధర్ బాబు



**కమాన్‌పూర్, అక్టోబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
శరన్నవరాత్రి సందర్భంగా కమాన్‌పూర్ పట్టణంలోని పలు దుర్గామాత మండపాలను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు భక్తిశ్రద్ధలతో సందర్శించారు. కిష్టంపల్లిలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం, సుభాష్‌నగర్, చత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో, వేణుగోపాల్ స్వామి దేవాలయం, జూలపల్లి ఆదర్శనగర్‌లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ“తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖశాంతులతో జీవించాలని కోరుకుంటున్నాను. ప్రజల సంక్షేమం కోసం కృషి చేయడం నా ధర్మం” అని పేర్కొన్నారు. అనంతరం యువసభ్యులు మంత్రివర్యులను శాలువాతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# అభివృద్ధి పనుల్లో అవకతవకలపై ఎంపీడీవో సస్పెన్షన్

**హుస్నాబాద్, అక్టోబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గ్రామీణ అభివృద్ధి పనుల నిర్వహణలో అవకతవకల ఆరోపణల నేపథ్యంలో హుస్నాబాద్ ఎంపీడీవోపై జిల్లా అధికారులు మంగళవారం సస్పెన్షన్ వేటు వేశారు. మండలంలోని పంచాయతీ కార్యదర్శులను ఇబ్బందులకు గురిచేశాడని ఆరోపణలు రావడంతో, ఇటీవల జిల్లా అధికారులు ఎంపీడీవో వ్యవహారంపై విచారణ చేపట్టి నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు. ఈ నివేదిక ఆధారంగా జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి ఎంపీడీవోను సస్పెండ్ చేసినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

# దసరా ర్యాలీతో మార్మోగిన వెన్నంపల్లి



**సైదాపూర్, అక్టోబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వెన్నంపల్లి గ్రామంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) స్థాపనకు 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా బుధవారం దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించగా, హైస్కూల్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీలో దాదాపు 60 మంది స్వయం సేవకులు పాల్గొన్నారు.శ్రద్ధ, క్రమశిక్షణ, సంఘ్ చరిత్ర, దేశభక్తి నినాదాలతో గ్రామం మార్మోగింది. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఐఏఎస్ అధికారి నరహరి



**గోదావరిఖని, అక్టోబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గోదావరిఖని పట్టణంలోని ఎల్బీనగర్, 32వ డివిజన్ తాజా ప్రాంతంలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపాల్ సెక్రటరీ, సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి ప్రారంభించారు. రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్న అయిత శివకుమార్‌ను అభినందించారు.కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ సీఈవో తీట్ల రమేష్ బాబు, అడిషనల్ సీఈవో మిట్టపల్లి రాజేందర్ కుమార్, డిప్యూటీ సీఈవో కీర్తి నాగార్జున, సీనియర్ జర్నలిస్టులు వడ్డేపల్లి దినేష్, బొంకూరి మధు (ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్), మైస రాజేష్ (రాష్ట్ర ఉపాధ్యక్షులు), ఎక్సైజ్ డీఎస్పీలు సామల సతీష్, రామ్ రెడ్డి, ఈర్ల శ్రీనివాస్, శ్రీలంక సురేష్, కే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.






# హుజూరాబాద్ విద్యుత్ సబ్ స్టేషన్‌లో విషాదం

## విద్యుత్ మరమ్మత్తుల సమయంలో ఆర్టిజన్ ఉద్యోగి మృతి



**హుజురాబాద్, అక్టోబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పట్టణంలోని బోర్నపల్లి విద్యుత్ సబ్ స్టేషన్‌లో బుధవారం ఉదయం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. రంగాపూర్ గ్రామానికి చెందిన ఆర్టిజన్ ఉద్యోగి శంకర్ రెడ్డి విద్యుత్ మరమ్మత్తులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.




## హనుమాన్ దేవాలయ అభివృద్ధికి రూ.5 లక్షల విరాళం



**వెల్దండ, అక్టోబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వెల్దండ మండల పరిధిలోని నారాయణపూర్ తండాలో నిర్మాణంలో ఉన్న హనుమాన్ దేవాలయాన్ని సందర్శించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు టాస్క్- సీవోవో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించిన అనంతరం, గత పర్యటనలో ఇచ్చిన హామీ మేరకు దేవాలయ అభివృద్ధికి రూ.5,00,000 విరాళం ప్రకటించారు. ఈరోజు తొలి విడతగా రూ.2,50,000 చెక్కును కమిటీ సభ్యులకు అందజేశారు. దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, వాటి అభివృద్ధికి ఐక్యత ఫౌండేషన్ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని తెలిపారు. సుంకిరెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నందుకు కమిటీ సభ్యులు, తండావాసులు కృతజ్ఞతలు తెలిపారు. భగవంతుని ఆశీస్సులతో ఆయన మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గోపాల్ నాయక్, మాజీ సర్పంచ్ అంజ్య, ఆలయ కమిటీ సభ్యులు గోపి, బనావత్ తారాసింగ్, లక్ష్మీపతి, నరసింహ, తార్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద మునిగల్ తుల్జా భవాని అమ్మవారి ఉత్సవాలు

**-అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్ యేనేనావత్ బాలు నాయక్.**



**దేవరకొండ,అక్టోబర్ 01 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** విజయ దశమి (దసరా) పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం నేరేడుగొమ్ము మండలంలోని పెద్దమునిగల్ గ్రామంలో నిర్వహించిన శ్రీ శ్రీ తుల్జా భవాని మాత అమ్మవారి ఆలయాన్ని ఎమ్మెల్యే బాలు నాయక్ సందర్శించి, ప్రజా ప్రతినిధులతో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ దేవరకొండ నియోజక వర్గ ప్రాంత ప్రజలపై ఉండి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, పాడిపంటలతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ముఖ్య నాయకులు, సిపిఐ రాష్ట్ర నాయకులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజల సంక్షేమం కోరిన రాఘవేందర్ రెడ్డి



**కల్వకుర్తి, అక్టోబర్ 1(నీలగిరి ఎక్స్ ప్రెస్):** శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో 10వ రోజు మహిషాసురమర్దినిగా అలంకరించబడిన అమ్మవారిని టాస్క్- సీవోవో, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షిస్తూ, ఆహ్వానించిన ఆలయ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు రాఘవేందర్ రెడ్డిని శాలువా, మెమెంటోతో సత్కరించారు. అనంతరం మండలంలోని లింగాసానిపల్లి గ్రామంలో నిర్వహించిన శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని, గ్రామంలో కొలువుదీరిన దుర్గాదేవిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ట్రస్ట్ చైర్మన్ జూలూరి రమేష్ బాబు, అధ్యక్షులు రవికుమార్, ప్రధాన కార్యదర్శి గుండ్ల రేవంత్, దాచేపల్లి నితిన్ కుమార్, కోశాధికారులు పోలగిరి బాబు, సంబు తరుణ్, వాస శేఖర్, ముత్యాలు, ప్రవీణ్, దుగ్గి వెంకటేష్, శ్రీధర్, వెంకటేష్, శ్రీనివాసులు, కాల్వ రమేష్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు. లింగాసానిపల్లి ఉత్సవ కమిటీ సభ్యులు కిరణ్ కుమార్, శేఖర్ రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్ చారి, వినోద్ రెడ్డి, సత్యం, బాలయ్య, గణేష్, రాజు గౌడ్, రాఘవేందర్, కుర్మయ్య, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జీవించే హక్కును హరించటం రాజ్యాంగ వ్యతిరేకం: సిపిఐ

**వనపర్తి,అక్టోబర్ 1 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** కేంద్ర హోం మంత్రి అమిత్ షా మావోయిస్టులనుమార్చి 2026 లోగా హతమారుస్తామనటం రాజ్యాంగ వ్యతిరేకమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల నరసింహ అన్నారు. బుధవారం వనపర్తి సిపిఐ ఆఫీసులో జిల్లా కార్యదర్శి విజయరాములు అధ్యక్షతన జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా బాల నరసింహ పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగం జీవించే హక్కును ప్రతి ఒక్కరికి కల్పించిందన్నారు. రాజ్యాంగబద్ధ పదవిలో కొనసాగుతూ అమిత్ షా ఇలాంటి వ్యాఖ్యలు చేయటం నియంత ధోరణికి నిదర్శనం అన్నారు. కాల్పుల విరమణ చేసి చర్చలు జరపాలని ఎంతోకాలంగా మావోయిస్టులు కోరుతున్నా పెడచెవిన పెట్టటం సరికాదన్నారు. రాజకీయంగా, సిద్ధాంతపరంగా భిన్నభిప్రాయాలు ఉంటాయని ఆ



కారణంగా చంపేస్తారా అని ప్రశ్నించారు. మావోయిస్టులను చర్చలకు పిలవాలన్నారు. దేశంలో బిజెపి ప్రజా వ్యతిరేక మతోన్మాద సంపన్న వర్గాల అనుకూల,విధానాలను అనుసరిస్తుందని ప్రతిఘటించి పోరాడేందుకు పార్టీ క్యాడర్లు సిద్ధం కావాలన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఐదు జడ్పిటిసి, 15 ఎంపీటీసీ స్థానాలకు పోటీ జిల్లాలో ఐదు జడ్పిటిసి, 15 ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేయాలని జిల్లా కౌన్సిల్లో నిర్ణయించామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ చెప్పారు. అందుకు నాయకులు కార్యకర్తలు గ్రామాల్లో సిద్ధం కావాలన్నారు. గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్కు మద్దతు ఇచ్చి గెలిపించామని, భవిష్యత్తు ఎన్నికల్లో ఇదే రీతిలో కలిసి పని చేద్దామని ఆనాడు కాంగ్రెస్ నాయకులు మాట ఇచ్చారన్నారు. దానికి కట్టుబడి స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ కి సముచితమైన సీట్లు ఇవ్వాలన్నారు. వచ్చే పార్టీలతో పొత్తు పెట్టుకుని పోటీ చేస్తామన్నారు. లేని పక్షంలో తమతో కలిసివచ్చే పార్టీల తో పొత్తు పెట్టుకుని పోటీలో దిగుతామన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, చంద్రయ్య, రమేష్, శ్రీరామ్, సీఎన్ శెట్టి, రాబర్ట్, మోష, అబ్రహం, భాస్కర్, డంగు కుర్మయ్య, వంక గోపాల్, శ్రీహరి, కుతుబ్, ఎర్రకురుమయ్య, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పిటిసి బరిలో మల్లేపల్లి జగన్



**వంగూరు, అక్టోబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అచ్చంపేట నియోజకవర్గంలోని వంగూరు మండలంలో ఎస్సీ రిజర్వ్ జెడ్పిటిసి స్థానానికి కాంగ్రెస్ పార్టీ తరఫున మాదిగ సామాజిక వర్గానికి చెందిన నాగర్ కర్నూల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మల్లేపల్లి జగన్ పోటీ చేయనున్నట్లు సమాచారం. రెండు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి అంకితంగా సేవలందిస్తున్న ఆయన, కష్టకాలంలో కార్యకర్తలకు అండగా నిలిచిన నాయకుడిగా గుర్తింపు పొందారు.బిఆర్ఎస్ పాలనలో అక్రమ కేసులు ఎదుర్కొన్న కాంగ్రెస్ కార్యకర్తలకు న్యాయ పరిరక్షణ కల్పించిన ఘనత జగన్‌దే అని పార్టీ శ్రేణులు పేర్కొంటున్నాయి. విద్యావంతుడు, సీనియర్ న్యాయవాది అయిన ఆయన, కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి తన వంతు కృషి చేశారు. వంగూరు మండల ప్రజలు ఈ స్థానాన్ని మల్లేపల్లి జగన్‌కు కేటాయించాలని కోరుతున్నట్లు సమాచారం.

## నల్లమల మహా బతుకమ్మ సంబరాల్లో ఎమ్మెల్యే వంశీకృష్ణ, డాక్టర్ అనురాధ



**అమ్రాబాద్, అక్టోబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అమ్రాబాద్ మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ అమరేశ్వర స్వామి దేవస్థాన ఆవరణలో సిబిఎం ట్రస్ట్ సహకారంతో నల్లమల మహా బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. దసరా పండుగను పురస్కరించుకొని జరిగిన ఈ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ, ట్రస్ట్ చైర్‌పర్సన్ డాక్టర్ అనురాధ పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి, తెలంగాణ సాంప్రదాయ పూలతో అలంకరించిన బతుకమ్మలను ఆరాధించారు. బతుకమ్మ ఆట, పాట, నృత్యాలతో వేడుకలు ఉత్సాహంగా సాగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు రూ.20,000, రూ.10,000, రూ.5,000 నగదు బహుమతులను వంశీకృష్ణ, అనురాధ చేతుల మీదుగా అందజేశారు. తెలంగాణ సాంస్కృతిక విలువలకు ప్రతిబింబంగా బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు. మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్న ఈ ఉత్సవం, అమరేశ్వర స్వామి దేవస్థానంలో మొదటిసారి నిర్వహించబడిన మహా బతుకమ్మ వేడుకగా నిలిచింది. రాబోయే రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని నిర్వాహకులు తెలిపారు.



# దసరా పర్వదినం నేపథ్యం







**1 రామాయణ గాథ - శ్రీరాముని విజయము**

రాక్షసరాజు రావణుడు సీతాదేవిని అపహరించి లంకలో బంధించాడు.సీతామాతను విడిపించడానికి శ్రీరాముడు వానరసేన సహాయంతో లంకపై దాడి చేశాడు. 9 రోజులు తీవ్ర యుద్ధం సాగి, దశమి రోజున రామబాణం రావణుని హృదయాన్ని దాటి అతన్ని సంహరించింది.

ఆ క్షణం నుండి ఈ రోజు అసత్యం, అధర్మం, దుర్మార్గం పై సత్యం, ధర్మం, న్యాయం గెలిచిన రోజుగా గుర్తింపు పొందింది.అందుకే ఈ రోజున రామలీలలు, రావణ దహనం జరుగుతాయి.

**2 దేవీ గాథ – మహిషాసుర మర్దిని**

మహిషాసురుడు అనే రాక్షసుడు బ్రహ్మదేవుని వద్ద కఠిన తపస్సు చేసి, “పురుషుల చేత మరణించకూడదు” అనే వరప్రార్థన పొందాడు.

ఆ వరప్రభావంతో అతడు దేవతలపై దాడి చేసి, వారిని ఓడించాడు. అప్పుడు దేవతలు తమ శక్తులన్నిటినీ కలిపి దుర్గాదేవిని (అంబికను) ఆవిర్భవింపజేశారు. తొమ్మిది రాత్రులు (నవరాత్రులు) భయంకరమైన యుద్ధం సాగింది. చివరగా దశమి రోజున మహిషాసురుడు సింహరూపం, రథరూపం, గజరూపం ఇలా అనేక మాయారూపాలు దాల్చినా, దుర్గాదేవి ఆమె త్రిశూలంతో మహిషాసురుని వధించింది.

ఈ సంఘటన దుర్గాదేవి శక్తి, సత్యం – దుర్మార్గంపై గెలిచిన చిహ్నంగా భావించబడింది.

**3 మహాభారత గాథ – పాండవుల ఆయుధపూజ**

పాండవులు వనవాసానికి వెళ్లినప్పుడు, అజ్ఞాతవాసంలో ఒక సంవత్సరం గడపాలని నియమముంది. ఆ సమయంలో వారు తమ ఆయుధాలను (గాండీవం, ఖడ్గం మొదలైనవి) శమీప వృక్షం కింద దాచారు. అజ్ఞాతవాసం ముగిసిన తర్వాత, విజయదశమి రోజున ఆ వృక్షం నుండి ఆయుధాలను తీసుకున్నారు. ఆ తర్వాత వారు యుద్ధానికి సన్నద్ధమై, కురుక్షేత్ర సంగ్రామంలో విజయం సాధించారు.

అందుకే ఈ రోజున ఆయుధపూజ (పరికరాలు, వాహనాలు, పనిముట్లు పూజించడం) సంప్రదాయంగా ఏర్పడింది.

**4 ఆధ్యాత్మిక భావం**

రామాయణంలో –సత్యం అధర్మంపై గెలవాలి.
దేవీభాగవతంలో – దైవశక్తి, ధైర్యం కలిస్తే చెడును జయించవచ్చు.
మహాభారతంలో – క్రమశిక్షణ, సహనం, సమయస్ఫూర్తి ఉంటే విజయాన్ని సాధించవచ్చు.

మొత్తంగా విజయదశమి మన జీవితంలో అజ్ఞానం పై జ్ఞానం, బలహీనత పై ధైర్యం, అసత్యం పై సత్యం, అన్యాయం పై న్యాయం గెలవాలని నేర్పే పండుగ.

## సేకరణ - కూర్పు

విజయప్రసాద్ నలుమాసు
కవి,తెలుగు బోధకులు



# దుర్గామాత ఉత్సవాల్లో పాల్గొన్న అండేకార్ యాదిలాల్





**ఆమనగల్లు, అక్టోబర్ 1(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

ఆమనగల్లు మండలం కోనాపూర్ గ్రామంలో దుర్గామాత ఉత్సవాలు అద్భుతంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. బుధవారం నాడు దుర్గామాత సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అండేకార్ యాదిలాల్ పాల్గొని అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్థులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి భావంతో అమ్మవారిని దర్శించుకున్నారు. గ్రామంలో ఆధ్యాత్మికతకు, సమూహ భక్తికి అద్దం పడేలా ఈ ఉత్సవాలు కొనసాగుతున్నాయి.

# బతుకమ్మ సాంస్కృతిక యాత్ర విజయవంతం

**కల్వకుంట్ల కవితను కలసిన పాండురంగా రెడ్డి, నాయకుల బృందం**



**హైదరాబాద్, అక్టోబర్ 1(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

కతార్, మాల్టా, లండన్ నగరాల్లో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహిస్తూ, రంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు, తెలుగు పాటలతో నిండిన గానాలు, తెలంగాణ తల్లి ఆరాధనతో ప్రపంచాన్ని మంత్రముగ్ధం చేసిన సాంస్కృతిక యాత్ర విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా బుధవారం నాడు రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి, సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ, కోల శ్రీనివాస్, ఉండెల బాబురావు, సభావట్ గణేష్ నాయక్ కలిసి నగరంలోని తెలంగాణ జాగృతి ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.బతుకమ్మ చుట్టూ గానం చేసిన ప్రతి స్వరం, ప్రతి నృత్యం తెలంగాణ ఆత్మను ప్రపంచానికి పరిచయం చేసింది. తెలంగాణ తల్లి తేజస్సును స్వదేశంలోనే కాకుండా విదేశాల్లోనూ ఆవిష్కరించి, తెలంగాణ ఆడబిడ్డల గణనీయమైన సంస్కృతిని అంతర్జాతీయ వేదికపై ప్రతిష్టాత్మకంగా నిలబెట్టిన కవిత పాత్రను పాండురంగా రెడ్డి ప్రశంసించారు. బతుకమ్మ పండుగకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడంలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యం కీలకంగా నిలిచిందని పేర్కొన్నారు.

# కనకదుర్గమ్మ పూజలో యువ నాయకుడు సురేష్



**తలకొండపల్లి, అక్టోబర్ 1(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

తలకొండపల్లి మండల కేంద్రంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన శ్రీ కనకదుర్గ అమ్మవారి విగ్రహం వద్ద శరన్నవరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల యువ నాయకుడు పెరుమాండ్ల సురేష్ పాల్గొని ప్రజల సుభిక్షం, ఆరోగ్యాన్ని కోరుతూ అమ్మవారిని దర్శించుకున్నారు. కమిటీ సభ్యులు సన్మానించగా, అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెరుమండ్ల వాసు, పుట్ట పాండు, మీసేవ మల్లేష్, దుర్గాపురం పాండు, కటికల మధు తదితరులు పాల్గొన్నారు.

# మార్గదర్శకులుగా వయోవృద్ధులు



**జీడిమెట్ల, అక్టోబర్ 1(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామంలోని సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అసోసియేషన్ సభ్యులను శాలువా, మెమోంటోలతో సత్కరించారు. వయోవృద్ధులు నేటితరానికి మార్గదర్శకులుగా నిలవాలన్నారు. ప్రేమతో ఉంటే జీవిత పాఠాలు వారివద్ద నేర్చుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# అమ్మవారి దర్శనంతో శరన్నవరాత్రి వైభవం



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 1(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

రాఘవేంద్ర నగర్లో డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ నిర్మించిన శ్రీ రేణుక దేవి ఆలయంలో మహిషాసురమర్దినిగా కొలువుదీరిన అమ్మవారిని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ, హైదర్ నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం వెంకటేష్ గౌడ్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో చండి హెూమం నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# తూప్రాన్‌లో ఘనంగా సద్దుల బతుకమ్మ



**తూప్రాన్, అక్టోబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

తూప్రాన్ పట్టణంలో బుధవారం సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో తగు సదుపాయాలు ఏర్పాటు చేశారు. పెద్ద చెరువు కట్టపై బతుకమ్మకు పూజలు నిర్వహించి, పండుగ సంబరాలను అంగరంగ వైభవంగా ప్రారంభించారు.

# దుర్గామాత కి ప్రత్యేక పూజలు చేసిన చింతల రవికుమార్ దంపతులు



**ఎల్బీనగర్ , అక్టోబర్ 1 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

వనస్థలిపురం డివిజన్ ఏ టైపు హుడా కాలనీ శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో జరుగుతున్న నవరాత్రి ఉత్సవాలో భాగంగా అష్ట దిగ్బంధన పూజ కారిక్రమములో చింతల రవి కుమార్ దంపతులు పాల్గొని అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ఆనందరజ్ కార్యవర్గ సభ్యులు భక్తులు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ



**మర్రిగూడ, అక్టోబర్ 1 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు అందించడం వారి గౌరవాన్ని పెంచడానికి, వారు చేసే సేవలకు గుర్తింపు ఇవ్వడానికి మరియు వారి ఆర్థిక భారాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది తెలంగాణ రాష్ట్ర ఓబీసీ నాయకులు నారోజు కుమారస్వామి చారి అన్నారు. మర్రిగూడెం మండల పరిధిలోని యరగండ్లపల్లి గ్రామపంచాయతీ పారిశుద్య కార్మికులకు దసరా పండుగ సందర్బంగా బీజేపీ ఆధ్వర్యం లో నూతన దుస్తులను పంపిని చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ నాయకులు నారోజు కుమారస్వామి చారి మాట్లాడుతూ ఈ కార్మికులకు అండగా ఉంటామని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వారికీ అనారోగ్య సమస్యలు ఉంటె నన్ను సంప్రదించాలి అని కుమారస్వామి చారి తెలియజేసారు. ఈ కార్యక్రమం లో బూత్ అధ్యక్షులు ఆవంచల దామోదర్,పంగ లక్ష్మణ్ , మండల నాయకులు ,పంగ యాదయ్య , అర్జీలపురం శేఖర్ ,సత్తయ్య , పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా హెల్ప్‌లైన్ ఏర్పాటు



**మంచిర్యాల, అక్టోబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు సంబంధించి నామినేషన్లు, పరిశీలన, ఉపసంహరణ, తుది జాబితా, పోలింగ్ కేంద్రాలు, పోలింగ్, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై సమాచారం, ఫిర్యాదులు, దరఖాస్తుల కోసం హెల్ప్‌లైన్ నంబర్ 08736-250501 అందుబాటులో ఉందని పేర్కొన్నారు. ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున, నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి సమాచారం అందించవచ్చని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఎన్నికల సంబంధిత ఏ అంశమైనా ఈ హెల్ప్‌లైన్ ద్వారా సంప్రదించవచ్చని సూచించారు.

# మోసపూరిత గోల్డ్ లోన్ కేసులో ఇద్దరు అరెస్ట్

## పోలీసుల వలలో డిండి బ్రాంచ్ మేనేజర్ సహా నిందితులు




**దేవరకొండ, అక్టోబర్ 1 (నీలగిరి ఎక్స్ప్రెస్)**
నల్గొండ జిల్లా డిండి పోలీస్ స్టేషన్ పరిధిలో ముత్తూట్ మినీ ఫైనాన్షియర్స్ లిమిటెడ్, డిండి బ్రాంచ్‌లో చోటుచేసుకున్న మోసపూరిత గోల్డ్ లోన్ కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. ఈ కేసు క్రైమ్ నెంబర్ 154/2025గా నమోదు అయింది. ఫిర్యాదుదారుడు రమావత్ శ్రీరాములు (34), వృత్తి వ్యాపారం, దేవరకొండ మండలంలోని గొట్టిముక్కల గ్రామానికి చెందిన వ్యక్తి. అతనికి హజ్య తండా, డిండి మండలానికి చెందిన అంగోత్ వెంకటేష్ (26) అనే వ్యక్తి పరిచయమై, తన బంగారం ముత్తూట్ బ్రాంచ్‌లో ఉన్నదని, అది విడిపిస్తే ప్రతి లక్షకు రోజుకు 3000 కమిషన్ ఇస్తానని నమ్మబలికాడు. డబ్బులు చెల్లించిన అనంతరం, బంగారం తిరిగి ఇవ్వకుండా బ్రాంచ్ మేనేజర్ శ్రీకాంత్ గౌడ్‌తో కలిసి మోసం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. విచారణలో నిందితులు డిండి పరిధిలో ప్రజలను ఇదే తరహాలో మోసం చేసి, రెండు కేసుల్లో మొత్తం 6,67,350/- దుర్వినియోగం చేసినట్లు పోలీసులు వెల్లడించారు. నిందితుల వద్ద నుండి 4,52,000/- నగదు, నకిలీ రసీదులు, రెండు స్మార్ట్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు. నిందితుడు వెంకటేష్ ఇదే నెలలో హైదరాబాద్‌లో కూడా ఇలాంటి మోసాలకు పాల్పడినట్లు విచారణలో వెలుగులోకి వచ్చింది. ప్రజలకు హెచ్చరికగా, "బంగారం విడిపిస్తే అధిక కమిషన్ ఇస్తామని చెప్పి గుర్తు తెలియని వ్యక్తులు ప్రలోభాలకు గురిచేస్తారు. తక్కువ వడ్డీకి రుణాలు ఇప్పిస్తామని మోసం చేస్తారు. అట్టి మోసపూరిత ఆఫర్లపై నమ్మకం ఉంచకుండా, అనుమానాస్పదంగా డబ్బులు అడిగితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి" అని దేవరకొండ ఏఎస్పీ శ్రీమతి మౌనిక ఐపీఎస్ సూచించారు. ఈ కేసు దర్యాప్తులో డిండి సీఐ బీసన్న, ఎస్ఐ బాలకృష్ణ, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# డీఎస్పీగా ఎంపికైన మహేశ్వరికి ఘన సన్మానం



**కరీంనగర్, అక్టోబర్ 1 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
గ్రూప్-1 పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ)గా ఎంపికైన మానకొండూరు మండల కేంద్రానికి చెందిన మొదుంపల్లి మహేశ్వరి (వయస్సు 29)ను కరీంనగర్ పోలీస్ కమిషనర్ శ్రీ గౌష్ ఆలం ఐపీఎస్ బుధవారం ఘనంగా సత్కరించారు. కమీషనర్ కార్యాలయంలో మహేశ్వరి కుటుంబ సభ్యులతో కలిసి కమిషనర్‌ను కలిసిన సందర్భంగా, ఆమెను శాలువాతో సన్మానించిన సీపీ గౌష్ ఆలం, "అంకితభావంతో సాధించిన ఈ విజయమే మీ భవిష్యత్తు ప్రజాసేవకు బలమైన పునాది అవుతుంది" అంటూ ప్రశంసలు కురిపించారు. పోలీస్ శాఖలో ఉన్నతాధికారిగా ప్రజల నమ్మకాన్ని చూరగొంటూ, సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మహేశ్వరి వెంట ఆమె తల్లి శ్రీమతి శంకరమ్మతో పాటు కుటుంబ సభ్యులైన శేఖర్, శివలింగం, కనకం శ్రీనివాస్, రాజేందర్ తదితరులు కూడా కమిషనర్‌ను కలిశారు. వారి సమక్షంలో జరిగిన ఈ సన్మానం, మహేశ్వరి విజయాన్ని మరింత గౌరవప్రదంగా నిలిపింది.

# యువత పట్టుదలతో కష్టపడితే ఏదైనా సాధించగలదు

## -విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ, అక్టోబర్ 1 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
"పట్టుదలతో కష్టపడితే యువత ఏదైనా సాధించగలదు. చదువుతో పాటు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగితే విజయం తప్పదు" అని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే శ్రీ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలోని తిప్పపూర్‌కు చెందిన గీత కార్మిక కుటుంబానికి చెందిన యువకుడు విష్ణువర్ధన్ గ్రూప్-1 పరీక్షల్లో 189వ ర్యాంకు సాధించి, సిద్దిపేట కలెక్టరేట్‌లో అసిస్టెంట్ ఆడిటర్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనను విప్ శ్రీనివాస్ అభినందించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ "చిన్నతనం నుండే ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల మోటివేషన్ క్లాసులు వినడం ద్వారా విష్ణువర్ధన్‌లో సివిల్ సర్వీసెస్ పై ఆసక్తి పెరిగింది. అదే లక్ష్యంగా కృషి చేసి, ఈ ఘనతను సాధించాడు. ఇది యువతకు ఆదర్శంగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు.

# జయశంకర్ భూపాలపల్లి డీఎస్సీడీఓ గా పదవి బాధ్యతలు స్వీకరించిన కె.సుకీర్తి జై భీమ్...

## -స్వాగతం పలికిన మినిస్టీరియల్ సిబ్బంది...



**జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 1(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ జయశంకర్ భూపాలపల్లి జిల్లా డీఎస్సీడిఓ గా కె.సుకీర్తి జై భీమ్ పదవి బాధ్యతలు స్వీకరించారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యాలయానికి కె.సుకీర్తి జై భీమ్ రాగానే సూపరింటెండెంట్ తుల రాజ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ పి.రమేష్ డీఎస్సీడీవోకు పూల బొకేతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రూప్ 1 అధికారి హోదాలో కె.సుకీర్తి జై భీమ్ జయశంకర్ భూపాలపల్లి డీఎస్సీడిఓ గా రావడం సంతోషదాయకమన్నారు. పిన్న వయసులోనే గ్రూప్ వన్ అధికారిగా ఎంపికై, గ్రామీణ ప్రాంతమైన జయశంకర్ భూపాలపల్లి కి డీఎస్సీడీవో గా రావడాన్ని స్వాగతిస్తున్నామని వారు తెలిపారు. పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అడిషనల్ జాయింట్ కలెక్టర్ (ఎల్ బి) విజయలక్ష్మి తదితరులను కె.సుకీర్తి జై భీమ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఇప్పటివరకు డిఎస్సిడిఓ గా పనిచేసిన ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పోల్కంపల్లిలో పేదల కోసం జీఎంజీ ఫౌండేషన్ కార్యాలయం ఏర్పాటు



**అబ్దుల్లాపూర్ మెట్టు, అక్టోబర్ 1 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా పోల్కంపల్లి గ్రామంలో పేద ప్రజల ఆర్థిక, సామాజిక సమస్యలకు అండగా నిలవాలనే సంకల్పంతో జీఎంజీ ఫౌండేషన్ కార్యాలయం త్వరలో ప్రారంభం కానుంది. ఈ ఫౌండేషన్‌ను తన స్వంత ఖర్చులతో ఏర్పాటు చేస్తున్నట్లు ఫౌండేషన్ ఛైర్మన్ గుండ్ల జంగం గౌడ్ వెల్లడించారు. గతంలో తాను అన్యాయాలను ఎదుర్కొన్న సమయంలో ఎవరి నుంచి డబ్బు సాయం గానీ, మాట సాయం గానీ లభించకపోవడంతో, ఆ అనుభవమే పేదలకు తోడ్పాటుగా నిలవాలన్న తపన కలిగించిందని ఆయన తెలిపారు.
ఈ ఫౌండేషన్‌ను రాజకీయ ప్రయోజనాల కోసం కాదు, ఎన్నికల కోసం కాదు. పేద ప్రజల పట్ల ఉన్న సానుభూతి, అనుభవాలనే ఆధారంగా స్థాపిస్తున్నాం. రాబోయే రోజుల్లో పేదల కోసం తాగునీటి సదుపాయాలు, ఆవశ్యకమైన సహాయ సహకారాలు అందించేందుకు జీఎంజీ ఫౌండేషన్ అండగా ఉంటుంది" అని గుండ్ల జంగం గౌడ్ స్పష్టం చేశారు.

# ఎల్లమ్మ చెరువులో శుభ్రత పనులు

## కమిషనర్ మల్లికార్జున్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ




**హుస్నాబాద్, అక్టోబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘ కమిషనర్ టి మల్లికార్జున్ గారి నేతృత్వంలో ఎల్లమ్మ చెరువు బతుకమ్మ నిమజ్జన పాయింట్ వద్ద శుభ్రత పనులు నిర్వహించారు. మున్సిపల్ సిబ్బందితో కలిసి చెరువులో ఉన్న బంతి పూలు, గునుగు పువ్వులను తొలగించి ట్రాక్టర్ ద్వారా కంపోస్ట్ షెడ్‌కు తరలించారు. తడి చెత్తతో ఎరువు తయారు చేసి మొక్కలకు వినియోగించవచ్చని కమిషనర్ తెలిపారు. పట్టణ ప్రజలు తడి, పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, పర్యావరణ అధికారి రవికుమార్, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, జవాన్లు, మెప్మా రిసోర్స్ పర్సన్స్, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# హుజూరాబాద్‌లో కాంగ్రెస్ దూకుడు

## బీసీ రిజర్వేషన్లతో ప్రజల్లో విశ్వాసం పెరిగిందన్న ప్రణవ్



**హుజూరాబాద్, అక్టోబర్ 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
"కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేశాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో హుజూరాబాద్ నియోజకవర్గంలోని అన్ని స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుంది" అని నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ధీమా వ్యక్తం చేశారు. బుధవారం కాంగ్రెస్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన, బీజేపీ -బీఆర్ఎస్ పార్టీలు బీసీలను మోసం చేస్తున్నాయని విమర్శించారు. "20 నెలల పాలనలో రేషన్ కార్డులు, ఇళ్లులు, ఉచిత కరెంట్, బస్ సౌకర్యం, రైతులకు రుణమాఫీ వంటి పథకాలు అమలయ్యాయి. ఇది ప్రజా ప్రభుత్వానికి నిదర్శనం" అని పేర్కొన్నారు. కౌశిక్ రెడ్డి నియోజకవర్గానికి ఏమీ చేయలేదని, హుజూరాబాద్%-%జమ్మికుంట మున్సిపాలిటీలకు రూ.15 కోట్లు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. మైనారిటీల అభివృద్ధికి రూ.29 లక్షలు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. "ప్రజా పాలనలో ప్రజల ఆశీర్వాదమే కాంగ్రెస్ బలమని" ప్రణవ్ స్పష్టం చేశారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, అక్టోబర్ 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అన్ని అవసరమైన సదుపాయాలు కల్పిస్తున్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం భీమారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆయన, మందుల నిల్వలు, పరిసరాలు, రిజిస్టర్లు తదితరాలను పరిశీలించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం కస్తూరిబా బాలికల పాఠశాలను సందర్శించి, అదనపు గదుల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.

# అలుగునూరు కాకతీయ బార్ వద్ద కారు బీభత్సం



**కరీంనగర్, అక్టోబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ మండలంలోని అలుగునూరులోని కాకతీయ బార్ సమీపంలో బుధవారం ఓ కారు బీభత్సం సృష్టించింది. కుక్కను తప్పించబోయిన కారు బారికేడ్లను ఢీకొట్టగా, ముందు భాగం దెబ్బతింది. డ్రైవర్‌కు పెను ప్రమాదం తప్పింది. అతివేగమే ప్రమాదానికి కారణమని భావిస్తున్నారు. పగటిపూట ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.

# స్థానిక ఎన్నికల్లో బీజేపీ పూర్తి స్థాయిలో పోటీ

**- రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు**




**కరీంనగర్, అక్టోబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీ నుంచి వార్డు మెంబర్ వరకు అన్ని స్థాయిలలో బీజేపీ పోటీ చేస్తుందని రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు స్పష్టం చేశారు. కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ప్రారంభమైందని, ఏకగ్రీవంగా ఉన్న చోట బి.ఫాం ఇవ్వనున్నట్లు తెలిపారు. అత్యధిక స్థానాలు సాధించడమే లక్ష్యమని పేర్కొన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు గ్రామీణ అభివృద్ధిని నిర్వీర్యం చేశాయని ఆరోపించిన ఆయన, కేంద్రం నుంచి వచ్చిన నిధులను దారి మళ్లించి పంచాయతీలను దెబ్బతీశారని విమర్శించారు. "నాడు సర్పంచులు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి ఏర్పడింది. పంచాయతీలకు కరెంట్ బిల్లులు కూడా చెల్లించలేని పరిస్థితి తీసుకొచ్చారు" అని అన్నారు. రైతులకు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద కేంద్రం నిధులు క్రమంగా జమ చేస్తోందని, ఉచిత బియ్యం, ఇంటింటికీ నీటి సరఫరా, రోడ్లు, నర్సరీలు అన్నీ కేంద్ర నిధులతోనే జరుగుతున్న అభివృద్ధి పనులని వివరించారు. "గ్రామాలకు రూ.40 వేల కోట్ల ఎరువుల సబ్సిడీ అందిస్తున్నాం. ఖరీఫ్ సీజన్‌లో లక్ష మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేశాం" అని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లకు బీజేపీ కట్టుబడి ఉందని, ఎన్నికలు జరగాలన్నదే తమ అభిమతమని పేర్కొన్నారు. "42 శాతం రిజర్వేషన్ల సవరణ అప్పుడే జరిగితే ఈ సమస్యే వచ్చేది కాదు. హైకోర్టు ఆదేశాల మేరకే ఎన్నికలు నిర్వహిస్తున్నారు. కేంద్ర నిధుల కోసమే ఎన్నికలు జరుపుతున్నారు" అని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో బీఆర్ఎస్ అవినీతి పాల్పడిందని, మేడిగడ్డ, సుందిళ్లకే పరిమితం చేయకుండా మొత్తం ప్రాజెక్టుపై విచారణ జరగాలని డిమాండ్ చేశారు. "ఎన్డీఎస్ఏ నివేదిక ప్రకారం రిపేర్ చేయాల్సిన అవసరం ఉంది" అని పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపులకు బీజేపీ వ్యతిరేకమని, పార్టీని వీడే ముందు రాజీనామా చేయాలన్నదే తమ నైతిక స్థానం అని స్పష్టం చేశారు. "బీజేపీ అభివృద్ధిపైనే మాట్లాడుతోంది. గ్రామాలు బాగుపడాలంటే బీజేపీని గెలిపించాలి" అని రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ప్రొఫెసర్ డా. బంగారి స్వామికి గ్లోబల్ హెల్త్ కేర్ లీడర్ అవార్డ్

**లండన్ పార్లమెంట్‌లో ఆసియా టుడే సంస్థ నుంచి పురస్కారం**



**కరీంనగర్, అక్టోబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** రెనే వైద్య సంస్థల అధినేత ప్రొఫెసర్ డా. బంగారి స్వామి ఆసియా టుడే వారి ఇండో -యుకె గ్లోబల్ హెల్త్ కేర్ లీడర్ అవార్డ్ -2025ను లండన్ పార్లమెంట్‌లో జరిగిన కార్యక్రమంలో అందుకున్నారు. వైద్యం అంటే వృత్తి మాత్రమే కాక, సామాజిక బాధ్యత అని పేర్కొన్న ఆయన, ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందన్నారు. గత రెండు దశాబ్దాల్లో 65,000కి పైగా శస్త్రచికిత్సలు నిర్వహించిన అనుభవం, సేవా కార్యక్రమాల్లో తన తల్లి శ్రీమతి బంగారి లక్ష్మీ స్మారకార్థంగా ప్రతి సంవత్సరం పది మందికి ఉచిత కీలు మార్పిడి ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వచ్చే అక్టోబర్‌లో ఉత్తర తెలంగాణాలో మొట్టమొదటిసారిగా రోబోటిక్ కీలు మార్పిడి శస్త్రచికిత్సను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. కరీంనగర్ నగరం సూపర్ స్పెషాలిటీ వైద్య సేవల హబ్‌గా ఎదుగుతోందని, హైదరాబాద్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా అత్యాధునిక వైద్య సేవలు రెనే హాస్పిటల్‌లో అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.

# చొప్పదండిలో రాత్రి 10 తర్వాత 144 సెక్షన్ అమల్లో

**దుర్గామాత నిమజ్జనాలు ఉదయం 6 నుంచి రాత్రి 10 వరకు**



**పెద్దపల్లి, సెప్టెంబర్ 30 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో చొప్పదండి మండల పరిధిలో దుర్గామాత నిమజ్జనాలు, ర్యాలీలు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల లోపే నిర్వహించాలని ఎస్సై నరేష్ రెడ్డి సూచించారు. రాత్రి 10 తర్వాత 144 సెక్షన్ అమల్లో ఉండటంతో ఊరేగింపులకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ప్రజలు నిబంధనలు పాటించాలని కోరారు.

## టీఎన్జీవో ఆధ్వర్యంలో ఘనంగా జన్మదినం, పదోన్నతులు, పదవీ విరమణకు ఘన సన్మానాలు




**కరీంనగర్, అక్టోబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగుల సంబరాలు ఘనంగా నిర్వహించారు. కిరణ్‌కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు, మల్కా రాజేశ్వరరావు పదవీ విరమణ సందర్భంగా ఆయన సేవలను ప్రశంసిస్తూ సన్మానించారు. అగ్రికల్చర్ శాఖలో పదోన్నతి పొందిన ఏవోలు అధికారులకు ఘన సన్మానం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర టీఎన్జీవో అధ్యక్షుడు మారం జగదీశ్వర్ ముఖ్య అతిథిగా హాజరై, "ఉద్యోగుల ఏకతా విజయానికి పునాది" అని పేర్కొన్నారు. సంఘ నాయకులు, మహిళా ప్రతినిధులు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం సభ్యులు సహా పలువురు పాల్గొన్నారు.

# నర్సరీ మొక్కల సంరక్షణపై కలెక్టర్ పమేలా దృష్టి

**బాలసదన్ పనులు వేగవంతం చేయాలని ఆదేశం**



**కరీంనగర్, అక్టోబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఎల్ఎండీ సమీపంలోని నర్సరీని సందర్శించిన కలెక్టర్ పమేలా సత్పతి, మొక్కలకు నీరు అందిస్తూ శుభ్రత పాటించాలని సూచించారు. రోడ్డు డివైడర్లలో, ఉమెన్స్ కాలేజీలో పండ్ల మొక్కలు నాటాలని సూచించారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలో మున్సిపల్ వాహనాల కోసం రూ.1 కోట్లతో షెడ్డు నిర్మాణానికి స్థలం పరిశీలించారు. మెడికవర్ ఆసుపత్రి సమీపంలో రూ.2 కోట్లతో నిర్మిస్తున్న బాలసదన్ భవన పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. విజయదశమి సందర్భంగా సప్తగిరి కాలనీలో మున్సిపల్ వాహనాలకు కలెక్టర్ పమేలా, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ పూజలు నిర్వహించారు.

# దుర్గామాతను దర్శించిన కాంగ్రెస్ నేత దుగ్యాల సంతోష్ రావు



**ఎలిగేడు, అక్టోబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ముప్పిరితోట గ్రామంలో ఏర్పాటు చేసిన మండపంలో దుర్గామాతను కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు దుగ్యాల సంతోష్ రావు మంగళవారం దర్శించుకున్నారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వేదమంత్రోచనలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ ఆయురారోగ్యంగా ఉండాలని, పాడి పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, యువత, కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమర్జెన్సీ వాహనాలకు అడ్డంకిగా మారుతున్న రోడ్డు పైన పార్కింగ్

**హుస్నాబాద్‌లో ట్రాఫిక్ నియంత్రణలో పోలీస్ శాఖ నిర్లక్ష్యం**




**హుస్నాబాద్,అక్టోబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అక్కన్నపేట పేట చౌరస్తా, నాగారం రోడ్, మల్లె చెట్టు చౌరస్తా వంటి ప్రధాన రహదారులపై వాహనదారులు ఇష్టానుసారంగా వాహనాలను రోడ్డు పైనే నిలిపేస్తుండటంతో ట్రాఫిక్ తీవ్రంగా అంతరాయం కలుగుతోంది. అత్యవసర సేవల కోసం వచ్చిన 108 ఎమర్జెన్సీ వాహనాలు కూడా రోడ్డు పైన పార్కింగ్ చేసిన వాహనాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ట్రాఫిక్ నియంత్రణ బాధ్యత పోలీస్ శాఖపై ఉన్నప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. గతంలోనూ ఈ సమస్యను పోలీస్ శాఖ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, ట్రాఫిక్ నియంత్రణపై గణనీయమైన చర్యలు చేపట్టలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను రోడ్డు పైన నిలిపి, ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్‌ను పూర్తిస్థాయిలో నియంత్రించాలని హుస్నాబాద్ పోలీస్ శాఖను ప్రజలు కోరుతున్నారు. ప్రజల భద్రత, అత్యవసర సేవల నిరాటంక ప్రవాహం కోసం ట్రాఫిక్ నియంత్రణ అత్యవసరమని స్థానికులు స్పష్టం చేస్తున్నారు.

# కరీంనగర్‌లో గంజాయి ముఠా అరెస్ట్

**-5.20 కిలోల గంజాయి స్వాధీనం**
**- ముగ్గురు యువకులు రిమాండ్**



**కరీంనగర్, అక్టోబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** తీగల గుట్టపల్లి వద్ద వాహన తనిఖీల్లో 5.20 కిలోల గంజాయితో ముగ్గురు యువకులు పోలీసులకు అడ్డంగా దొరికారు. రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి నేతృత్వంలో జరిగిన తనిఖీల్లో పెద్దపల్లి, మానకొండూరు ప్రాంతాలకు చెందిన యువకులు ఒడిశా నుంచి గంజాయిని తరలిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. గతంలోనూ గంజాయి కేసుల్లో శిక్ష అనుభవించినట్లు సమాచారం.

# కమీషనరేట్ కేంద్రంలో ఘనంగా దసరా పూజలు

**ఆయుధ, వాహన పూజల్లో పాల్గొన్న కమిషనర్ గౌష్ ఆలం**



**కరీంనగర్, అక్టోబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో దసరా సందర్భంగా ఆయుధ, జమ్మి, వాహన పూజలు ఘనంగా నిర్వహించారు. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీం రావు, ఏసీపీలు, సీఐలు, రిజర్వు ఇన్స్పెక్టర్లు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చండీయాగంలో పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్

**నవరాత్రి ఉత్సవాల్లో మహా శక్తి దేవాలయ సందర్శన**

**కరీంనగర్, అక్టోబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పదవ రోజు బుధవారం శ్రీ మహా శక్తి దేవాలయంలో నిర్వహించిన రుద్ర సహిత చండీయాగంలో కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్దంపతులు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు పాల్గొన్నారు.



# గాజాపై కొనసాగిన ఇజ్రాయిల్ దాడులు

## తాజాగా 30మంది పాలస్తీనియన్ల దుర్మరణం



**గాజా,01 అక్టోబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
గాజాపై ఇజ్రాయిల్ చేస్తున్న అమానవీయ దాడులకు ఇప్పటికే వేలాది మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. తాజాగా ఇజ్రాయిల్ చేసిన దాడుల్లో 30 మందికిపైగా పాలస్తీనియన్లు మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే? బుధవారం ఉదయం గాజా నగరానికి తూర్పున ఉన్న జీ టౌన్‌లో అల్ ఫలు స్కూల్‌పై క్షిపణి దాడికి పాల్పడింది. ఈ స్కూల్లోనే వందలాది మంది నిరాశ్రయులు ఆశ్రయం పొందుతున్నారు. ఈ క్షిపణి దాడిలో 34 మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. అలాగే గాజా నగరానికి తూర్పున ఉన్న దరాజ్ పరిసరాల్లోని ఒక ఇంటిపై ఇజ్రాయిల్ సైన్యం బాంబు దాడికి పాల్పడంతో ఏడుగురు మృతి చెందారు. పలువురికి గాయాలయ్యాయని మీడియా వర్గాలు పేర్కొన్నాయి. కాగా, అక్టోబర్ 7 2023న ప్రారంభమైన ఇజ్రాయిల్ దాడుల వల్ల ఇప్పటివరకూ ఎన్నో భవనాలు, పాఠశాలలు బాంబుల దాడికి కూలిపోయాయి.

# కేంద్ర కేబినేట్ కీలకనిర్ణయం

(మొదటి తరువాయి)

పలాస, .రాజధాని అమరావతిలోని శాఖమూరు ప్రాంతాల్లో ఈ కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. తెలంగాణ రాష్ట్రంలో. .భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం, ములుగు జిల్లా కేంద్రం(గిరిజన ప్రాంతం), .జగిత్యాల జిల్లా - రూరల్ మండలం చెల్గల్, .వనపర్తి జిల్లా - నాగవరం శివార్ ప్రాంతాల్లో విద్యాలయాలను కేంద్రం ఏర్పాటు చేయనుంది. మొదటిసారిగా అన్ని 57 కేంద్రీయ విద్యాలయాలను జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా మూడు సంవత్సరాల ప్రాథమిక ప్రీ-ప్రైమరీ తరగతులైన బాలవాటికలను కలిగి ఉంటాయి.

# జూబ్లీహిల్స్ ఎన్నికపై సీఎం రేవంత్ కసరత్తు

(మొదటి తరువాయి)



పేర్కొన్నారు. గెలుపు గుర్రాన్ని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నిలబెట్టాలన్న కోణంలోనే నివేదిక ఉండాలని సీఎం పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికశాతం స్థానాలను కైవసం చేసుకోవాలని స్పష్టం చేశారు. ఈ అంశంలో ఇన్‌ఛార్జ్ మంత్రులతోపాటు ఎంపీల భాగస్వామ్యంతో వెళ్లాలని సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కూడా సమావేశమై ఈ అంశంపై చర్చించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్, తుమ్మల నాగేశ్వర రావు జిల్లా ఇన్‌ఛార్జిలుగా ఉన్నారు. టికెట్ ఆశిస్తున్న అభ్యర్థుల జాబితాను సిద్ధం చేయాలని జిల్లా ఇన్‌ఛార్జిలకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అలానే గెలుపు కోసం అనుసరించే ప్రణాళికలను కూడా సిద్ధం చేయాలని సూచించారు. ఇక్కడ బీసీ అభ్యర్థిని రంగంలోకి దించుతారా? లేదా ఓసీకి అవకాశం ఇస్తారా? అన్నది ఇంకా క్లారిటీ లేదు. బీసీ కోటాలో అంజాన్ కుమార్ యాదవ్, నవీన్ యాదవ్, బొంతు రామ్మోహన్ రేసులో ఉన్నారు. రెడ్డి కోటలో సీఎస్ రెడ్డి, రంజిత్ రెడ్డిలు ఉన్నారు.

# అనుమానాస్పద రీతిలో ఉత్తరాఖండ్ జర్నలిస్టు మృతి



**ఉత్తరకాశీ, అక్టోబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బిజెపి డబుల్ ఇంజిన్ సర్కార్ ఉన్న రాష్ట్రాల్లో పాత్రికేయులకు సైతం రక్షణ లేకుండా పోతోంది. నిజాలను నిర్భయంగా వెల్లడించే ప్రత్యామ్నాయ మీడియాపై విస్మయకర రీతిలో దాడులు పెరిగిపోతున్నాయి. తాజాగా ఉత్తరాఖండ్‌లో ప్రముఖ జర్నలిస్టు రాజీవ్ ప్రతాప్ సింగ్ అనుమానాస్పదరీతిలో చనిపోయారు. గత సెప్టెంబరు 18న ఆయన అదృశ్యమవగా ఆ మరుసటి రోజు ఆయన కారును భాగీరథి నదికి సమీపంలో కనుగొన్నారు. ఆ తర్వాత పది రోజులకు అంటే సెప్టెంబరు 28న ఆయన మృతదేహాన్ని ఉత్తరకాశీలోని ఒక చెరువు నుండి స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలోని దయనీయ పరిస్థితులను తన కథనాల ద్వారా వెల్లడించిన నేపథ్యంలో రాజీవ్ ఇలా అనుమానాస్పద రీతిలో మరణించడం పట్ల పాత్రికేయులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆయనను కచ్చితంగా హత్య చేసి..ఇలా పడేసివుంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. జర్నలిస్టు రాజీవ్ ప్రతాప్ సింగ్ మృతిపై తక్షణమే నిష్పాక్షికంగా, పారదర్శకంగా దర్యాప్తు జరగాలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. బిజెపి పాలనలో నిజాయితీ గల జర్నలిజం నేడు భయం, అభద్రతా నీడలో జీవిస్తోందని రాహుల్ గాంధీ విమర్శించారు.

# తొలిసారి బిలియనీర్ల క్లబ్‌లో చేరిన షారుఖ్ ఖాన్

## ధనవంతుల జాబితాలో ముకేశ్ అంబానీనే టాప్



**న్యూఢిల్లీ అక్టోబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ తొలిసారి బిలియనీర్ల క్లబ్‌లో చేరారు. రూ.12,490 కోట్ల నెట్‌వర్త్‌తో తొలిసారి ధనవంతుల జాబితాలో చోటు దక్కించుకున్నారు. ఇక ఈ లిస్ట్‌లో ఆసియాలోనే అత్యంత ధనవంతుడిగా పేరుగాంచిన ముకేశ్ అంబానీనే టాప్‌లో ఉన్నారు. హురున్ ఇండియా రిచ్ లిస్ట్ 2025 ఎడిషన్ ప్రకారం.. ముకేశ్ అంబానీ కుటుంబం భారత్‌లో అత్యంత సంపన్నులుగా నిలిచారు. అంబానీ ఫ్యామిలీ రూ.9.55 లక్షల కోట్లతో అగ్రస్థానంలో ఉంది. ఆ తర్వాత గౌతమ్ అదానీ ఆయన కుటుంబం రూ.8.15 లక్షల కోట్లతో రెండోస్థానంలో నిలిచింది. ఇక ఈ జాబితాలో రోష్ని నాదర్ మల్హోత్రా, ఆమె కుటుంబం తొలిసారి మూడోస్థానంలోకి వచ్చింది. రూ.2.84 లక్షల కోట్లతో ఆమె భారత్‌లో అత్యంత ధనవంతురాలైన మహిళగా నిలిచారు. కాగా, భారత్‌లో బిలియనీర్ల సంఖ్య పెరుగుతోందని సదరు నివేదిక సూచిస్తోంది. ప్రస్తుతం దేశంలో మొత్తం బిలియనీర్ల సంఖ్య 350 దాటింది. 13 సంవత్సరాల క్రితం ఈ జాబితా ప్రారంభమైనప్పటి నుంచి బిలియనీర్ల సంఖ్య ఆరు రెట్లు పెరిగింది. ఇక మొత్తం బిలియనీర్ల విలువ రూ.167 లక్షల కోట్లుగా ఉంది. ఇది భారత్ జీడీపీలో దాదాపు సగం.దేశంలో యువ బిలియనీర్ల సంఖ్య కూడా క్రమంగా పెరుగుతున్నట్లు సదరు నివేదిక వెల్లడించింది. తాజాగా పెర్ప్లెక్సిటీ వ్యవస్థాపకుడు 31 ఏళ్ల అరవింద్ శ్రీనివాస్ రూ. 21,190 కోట్ల సంపదతో భారత్‌లోనే అతి పిన్న వయస్కుడైన బిలియనీర్‌గా నిలిచారు. భారత్‌లో బిలియనీర్ల సంఖ్యలో ముంబై అగ్రస్థానంలో నిలిచింది. ముంబై నగరంలో దాదాపు 451 మంది సంపన్న వ్యక్తులు జీవిస్తున్నారు. ఆ తర్వాత న్యూఢిల్లీలో 223, బెంగళూరులో 116 మంది అత్యంత ధనవంతులు ఉన్నారు.

# బీసీ హక్కుల కోసం బీఆర్‌ఎస్ ఉద్యమించాలి

## వచ్చేయేడు లక్షమందితో బతుకమ్మ నిర్వహిస్తా
## స్థానిక ఎన్నికలపై గందరగోళం తొగించాలి: కవిత



**హైదరాబాద్ అక్టోబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బతుకమ్మ వేడుకల సందర్భంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. చింతమడక నుంచి లండన్ వరకు బతుకమ్మను తీసుకెళ్లిన అనుభవం ఉందని గుర్తుచేసిన ఆమె, ప్రస్తుతం తెలంగాణలో సోయి లేని ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు. బతుకమ్మ నిమజ్జనంలో సీఎం పాల్గొనడం ఆహ్వానించదగ్గ విషయమేనని పేర్కొన్న కవిత, అయితే గిన్నిస్ రికార్డ్ కోసం బతుకమ్మను వాడుకోవడం ఎందుకని ప్రశ్నించారు. కేవలం పది వేల మంది మహిళలతో బతుకమ్మ నిర్వహించి అవమాన పరిచారని ఆరోపించారు. వచ్చే సంవత్సరం లక్ష మంది మహిళలతో బతుకమ్మ జరిపి గిన్నిస్ రికార్డులో స్థానం సంపాదిస్తామని కవిత ప్రకటించారు. బీసీ కులగణన చేపట్టినప్పుడు తప్పు అన్నారు, కానీ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ల జీవో ఇచ్చిన వెంటనే కేసులు వేశారని కవిత విమర్శించారు. రేవంత్ రెడ్డి సన్నిహితులే ఈ కేసులు వేశారని ఆమె ఆరోపించారు. బీసీ హక్కుల కోసం బీఆర్ఎస్ ఉద్యమం చేస్తే మంచిదని సూచించారు.బీజేపీ నేత ఈటెల రాజేందర్‌పై కూడా కవిత ఘాటు కామెంట్స్ చేశారు. ఎవరూ పోటీ చేయొద్దంటూ బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారు. ఈటెల వ్యాఖ్యలు వ్యక్తిగతవేనా? లేక బీజేపీ పార్టీ స్టాండ్‌నా? అని ప్రశ్నించారు. మహారాష్ట్రలా ఎన్నికలు రద్దవుతాయని ఈటెల చెప్పడం కోర్టులను ప్రభావితం చేసే ప్రయత్నమేనని ఆమె విమర్శించారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును పాస్ చేసినప్పటికీ, వర్గీకరణ వారీగా రిజర్వేషన్లు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని కవిత వ్యాఖ్యానించారు. ఈ నెల 8న కోర్టు తీర్పు వచ్చిన తర్వాత మా కార్యాచరణను ప్రకటిస్తామని ఆమె వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగు తాయో లేదో ఇంకా క్లారిటీ లేదని, పోటీపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు రిపేర్ పనులను ప్రభుత్వం చేపట్టడం
స్వాగతించదగ్గదని పేర్కొన్నారు.

# తెలంగాణలో శాంతి భద్రతలకు పెద్దపీట

(మొదటి తరువాయి)

తెలిపారు. నూతన డీజీపీగా ఆయన లక్డీకపూల్‌లోని డీజీపీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. వేద మంత్రాలతో డీజీపీ కార్యాలయంలోకి ఆయన్ను పండితులు ఆహ్వానించారు. తెలంగాణ 6వ డీజీపీగా 1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారి శివధర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్నారు. తెలంగాణ డీజీపీగా అవకాశం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. పోరాట మార్గం వీడేందుకు సిద్ధమని ఇటీవల నక్సల్స్ నేత లేఖ రాశారు. జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని వారిని కోరుతున్నాం. మావోయిస్టుల సిద్ధాంతాలు ఆచరణలో విఫలమయ్యాయని భావిస్తున్నాం. లొంగిపోయిన వారికి అన్ని రకాలుగా అండగా ఉంటాం. రాష్ట్రంలో పోలీసుస్టేషన్ల సంఖ్య కంటే పోలీసుల్లో నైపుణ్యాలను పెంచేందుకు చర్యలు తీసుకుంటాం. పోలీసు శాఖ ప్రత్యేక విభాగాల్లోని ఖాళీలను నిపుణులతో భర్తీ చేస్తాం అని డీజీపీ తెలిపారు. తెలంగాణలో శాంతి భద్రతలు కాపాడం మా మొదటి కర్తవ్యం. తెలంగాణ అభివృధికి, పెట్టుబడులు రాకకు లా అండ్ ఆర్డర్ ఎంతగానో దోహదపడుతుంది. మా ముందు ఉన్న లక్ష్యం స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా నిర్వహించడం. మీడియా సహకారం చాలా అవసరం. పోలీస్ శాఖలో 17 వేల పోస్టులు ఖాళీ ఉన్నాయి, వాటిని భర్తీ చేయాలి. మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవడండి. మావోయిస్టులపై నమోదు అయిన కేసులు విషయంలో సానుకూలంగా వ్యవహరిస్తా. మావోయిస్టుపై వేధింపులు ఉండవు. ప్రభుత్వం ముందు మీరు ఆత్మసమర్పణ చేసుకోండి, ముందుకు రండి. మావోయిస్టు పార్టీ నుండి బయటికి రండి. మావోయిస్టు పొలిట్ బ్యూరో సుజాత ఇటీవలే మావోయిస్టు పార్టీని వీడారు. వేణుగోపాల్ ఇచిన స్టేట్మెంట్ జగన్ ఖండించారు. మావోయిస్ట్ నేత జగన్ ఇచిన స్టేట్మెంట్ అందరూ చూసాం. వీరి మధ్యలో సమస్యలు ఉన్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వం మావోయిస్టులకు అందించాల్సిన బెనిఫిట్స్ అందిస్తాం. సైబర్ క్రైమ్ నేరాలు అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకుంటాం. పోలీస్ సిబ్బంది స్కిల్స్ పెంచుతాం. బేసిక్ పోలింగ్ అండ్ విజువల్ పోలీసింగ్
మానిటరింగ్ సిస్టమ్ ఇంప్రూవ్ చేస్తాము' అని కొత్త డీజీపీ శివధర్ రెడ్డి చెప్పారు.

# టీవీకే విజయ్ కీలక నిర్ణయం.. రాష్ట్రవ్యాప్త పర్యటన వాయిదా



**న్యూఢిలీ అక్టోబర్ 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరూర్ తొక్కిసలాట ఘటన నేపథ్యంలో తమిళగ వెట్రి కళగం పార్టీ వ్యవస్థాపకుడు, తమిళ స్టార్ నటుడు విజయ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. తన రాష్ట్రవ్యాప్త పర్యటనను వాయిదా వేసుకున్నారు.ఈ విషయాన్ని టీవీకే పార్టీ బుధవారం అధికారికంగా ప్రకటించింది. కరూర్ ఘటన నేపథ్యంలో తమ పార్టీ నాయకుడు విజయ్ రాష్ట్రవ్యాప్త పర్యటనను రెండు వారాల పాటూ తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు తెలిపింది. విజయ్ ఆమోదంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. బహిరంగ సభలకు సంబంధించిన వివరాలను త్వరలోనే ప్రకటించనున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రకటన విడుదల చేసింది. మరోవైపు పోలీసుల అనుమతితో వచ్చే వారం విజయ్ కరూర్‌లో పర్యటించనున్నట్లు తెలుస్తోంది. అక్కడ బాధిత కుటుంబాలను పరామర్శించనున్నట్లు సమాచారం. కరూర్‌లో శనివారం రాత్రి నటుడు, టీవీకే చీఫ్ విజయ్ నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాటలో 41 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 60 మందికిపైగా గాయపడ్డారు. మృతుల కటుంబాలకు విజయ్ రూ.20 లక్షల చొప్పున, తమిళనాడు ప్రభుత్వం రూ.10 లక్షల చొప్పున, కేంద్రం రూ.2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. మరోవైపు ఈ ఘటనలో కుట్ర కోణం ఉందని టీవీకే ఆరోపిస్తోన్న విషయం తెలిసిందే. ఈ మేరకు దర్యాప్తునకు డిమాండ్ చేస్తోంది. తొక్కిసలాట ఘటనపై విజయ్ భావోద్వేగానికి గురయ్యారు. ఈ మేరకు మంగళవారం వీడియో సందేశాన్ని కూడా విడుదల చేసిన విషయం తెలిసిందే.





# ఇంటిదైన బాలికా వధు చిన్నారి అవికాగోర్

చిన్నారి పెళ్లికూతురు'గా విశేష గుర్తింపుపొందిన నటి అవికా గోర్ వివాహబంధంలోకి అడుగుపెట్టారు. సెప్టెంబర్ 30న తన ప్రియుడు మిళింద్ చద్వానీని వివాహమాడారు. ఈవిషయాన్ని తెలుపుతూ తాజాగా తన పెళ్లి ఫొటోలు పంచుకున్నారు. 'బాలిక నుంచి వధువు వరకూ..' అనే క్యాప్షన్‌తో అవికా కొన్ని పిక్స్ షేర్ చేశారు. ప్రస్తుతం అవి వైరల్ అవుతున్నాయి. అభిమానులు, సెలబ్రిటీలు ఈ జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అవికాను పెళ్లాడిన మిళింద్ చద్వానీ సామాజిక కార్యకర్త, వ్యాపారవేత్త. క్యాంప్ డైరీస్ పేరిట ఓ ఎన్జీవోను నెలకొల్పారు. అంతకుముందు ఓ ప్రముఖ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేశారు. 2019లో ఓ టీవీలో ప్రసారమైన 'రోడీస్ రియల్ హీరోస్' షోతో బుల్లితెర ప్రేక్షకులను ఆకర్షించారు. కామన్ ఫ్రెండ్స్ ద్వారా కొన్నాళ్లక్రితం మిళింద్, అవికా మధ్య పరిచయం ఏర్పడింది. తర్వాత స్నేహితులయ్యారు. పెద్దల అంగీకారంతో వివాహబంధంలోకి అడుగుపెట్టారు. 'ఉయ్యాలా జంపాలా'తో హీరోయిన్‌గా ప్రయాణం మొదలుపెట్టిన అవికా తొలి ప్రయత్నంలోనే విజయం అందుకున్నారు. తర్వాత, 'సినిమా చూపిస్త మావ', 'ఎక్కడికి పోతావు చిన్నవాడా', 'రాజుగారి గది 3' తదితర చిత్రాలతో ఆకట్టుకున్నారు. ఆమె లేటెస్ట్ మూవీ 'షణ్ముఖ' ఈ ఏడాది మార్చిలో విడుదలై



# కుర్రాళ్ళ గుండెల్లో బాణాలు గుచ్చుతున్న సాన్వి మేఘన

సినిమా ఇండస్ట్రీలో ఎన్ని సినిమాలు చేశాం అన్నది కాదు ఎంత క్రేజ్ తెచ్చుకున్నాం అనేది ముఖ్యం.. చాలా మంది హీరోయిన్స్ పదుల సంఖ్యలో సినిమాలు చేసినా అంతగా గుర్తింపు తెచ్చుకోరు. కానీ కొంతమంది భామలు మాత్రం ఒకే ఒక్క సినిమాతో ఓవర్ నైట్ లో స్టార్స్ గా మారిపోతున్నారు. ఇప్పటికే చాలా మంది యంగ్ బ్యూటీ తక్కువ సినిమాలతో పాపులర్ అయ్యి.. ఇప్పుడు బిజీ బిజీగా గడుపుతున్నారు.వారిలో శాన్వి మేఘన ఒకరు. శాన్వి మేఘన 1998 సెప్టెంబరు 12న హైదరాబాద్‌లో జన్మించింది. ఈ ముద్దుగుమ్మ 2019లో "సైరా నరసింహారెడ్డి" సినిమాతో తన సినీ జర్నీని ప్రారంభించింది. ఆ తర్వాత "పిట్ట కథలు" , "బిలాల్‌పూర్ పోలీస్ స్టేషన్", "పుష్పక విమానం", "మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్" వంటి చిత్రాల్లో నటించి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది."పుష్పక విమానం"లో ఆమె షార్ట్ ఫిల్మ్ హీరోయిన్‌గా చేసిన పాత్ర ప్రేక్షకులను మెప్పించింది. తెలుగులో ఈ అమ్మడు ఇప్పటివరకు ఆరు సినిమాలు చేసింది. అలాగే తమిళ్ లో ఓ సినిమా చేసింది. తమిళ్ లో ఆమె కుటుంబస్థాన్ అనే సినిమాలో నటించింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది.తెలుగులో రీసెంట్ గా టుక్ టుక్ అనే సినిమా చేసింది. చేసిన సినిమాలన్ని మంచి టాక్ సొంతం చేసుకున్నా ఈ భామకు మాత్రం అంతగా గుర్తింపు రాలేదు. సినిమా పరిశ్రమలో తనదైన ముద్ర వేయడానికి ప్రయత్నిస్తోంది ఈ అమ్మడు. ఇప్పటికైన ఈ అమ్మడికి పెద్ద సినిమా ఆఫర్స్ వస్తాయేమో చూడాలి.ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఈ బ్యూటీ షేర్ చేసే ఫోటోలకు విపరీతమైన క్రేజ్ ఉంది. ఆ ముద్దుగుమ్మ షేర్ చేసిన ఫోటోలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. ఈ ఫోటోలకు కుర్రాళ్లు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.

# నటి దీపికా పడుకొణె సమాధానం

వెల్లడించిన భారత

గత కొన్ని రోజులుగా దీపికా పదుకొణెకు సంబంధించిన కొన్ని విషయాలు వైరల్‌గా మారగా... తాజాగా ఆమె వీటిపై స్పందించారు. ఇటీవల జరిగిన ఫరాఖాన్ అంశంపై ఓ మీడియా కథనానికి స్పష్టతనిచ్చారు. అలాగే తన స్వభావం గురించి మరో ఇంటర్వ్యూలో మాట్లాడారు. తాను ఎప్పుడూ, దేనికీ భయపడలేదని చెప్పారు. ప్రముఖ కొరియోగ్రాఫర్, దర్శకురాలు ఫరాఖాన్, దీపికా ఒకరినొకరు ఇన్‌స్టాలో అన్‌ఫాలో చేసుకొన్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై ఫరాఖాన్ ఘాటుగా స్పందించారు. దీనికి సంబంధించిన కథనాన్ని రాసిన మీడియాకు ఆమె రిప్లై పెట్టారు. సోషల్ మీడియాలో కాకుండా డైరెక్ట్‌గా మాట్లాడుకోవాలని తాను, దీపిక నిర్ణయించుకున్నట్లు చెప్పారు. అందుకే పుట్టినరోజు శుభాకాంక్షల పోస్ట్‌లు కూడా పంచుకోమన్నారు. అలాంటివి దీపికకు నచ్చవని చెప్పారు. చిన్న విషయాలను ఇలా వివాదాస్ప దంగా మార్చొద్దని కోరారు. దీనికి దీపిక కూడా రిప్లై పెట్టారు. ఫరాఖాన్ కామెంట్సే తాను కూడా చెప్పాలనుకున్నానన్నారు. తథాస్తు.. అంటూ చేతులు జోడించిన ఎమోజీలను పంచుకున్నారు. దీంతో ఈ వివాదానికి ఫుల్‌స్టాప్ పడింది. సినిమాలకు రేటింగ్స్ ఇచ్చే ప్రముఖ ఎంటర్‌టైన్‌మెంట్ పోర్టల్ ఐఎండీబీ తాజాగా 26 ఏళ్ల సినిమాలకు సంబంధించిన నివేదికను విడుదల చేసింది. ఒక్కో ఏడాదిలో విశేష ఆదరణ పొందిన చిత్రాల జాబితాను పంచుకుంది. ఇందులో దీపిక నటించిన 10 చిత్రాలు ఉండడం విశేషం. దీనిపై ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. నా కెరీర్‌లో ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నాను. సవాళ్లను స్వీకరించడంలో భయపడలేదు. వాటికీ ఎప్పుడూ సిద్ధంగానే ఉన్నాను. ప్రశ్నించడానికి కూడా వెనుకాడను. నా కుటుంబం, అభిమానుల సహకారం, ప్రేమాభిమానాలే నాకు విమర్శలను ఎదుర్కోగల శక్తినిచ్చాయి. ఈ నివేదిక నాలో ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచిందని తెలిపారు.



# విష్ణు విశాల్ నుంచి మరో క్రేజీ థ్రిల్లర్

'ఆర్యన్' టీజర్ విడుదల

ప్రముఖ తమిళ నటుడు విష్ణు విశాల్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ చిత్రం 'ఆర్యన్'. ప్రవీణ్ కె దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో రూపొందుతున్న ఈ సినిమా టీజర్‌ను మంగళవారం విడుదల చేశారు. 'ఆర్యన్' టీజర్.. ఒక హత్య కేసు దర్యాప్తు నేపథ్యంలో మొదలయ్యే డార్క్ ఇంటెన్స్ ప్రపంచాన్ని పరిచయం చేస్తూ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. విష్ణు విశాల్ ఇందులో శక్తివంతమైన పోలీస్ అధికారి పాత్రలో కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఆయన గతంలో నటించిన సంచలన థ్రిల్లర్ 'రాట్ససన్' తర్వాత మరోసారి పవర్‌ఫుల్ పోలీస్‌గా కనిపించనుండటంతో ఈ సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. విష్ణు విశాల్‌తో పాటు సెల్వరాఘవన్, శ్రద్ధా శ్రీనాథ్, మానస చౌదరి తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు జిబ్రాన్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని శుభ్ర, ఆర్యన్ రమేష్, విష్ణు విశాల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

# రిషబ్ శెట్టి కాంతార చాప్టర్ 1 రిలీజ్ టైం.. నైజాం మూవీ లవర్స్‌కు నిరాశే..!

శాండల్‌వుడ్ స్టార్ రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో లీడ్ రోల్‌లో నటిస్తోన్న కాంతార ప్రీక్వెల్ ప్రాజెక్ట్ కాంతార చాప్టర్ 1. ఈ మూవీ తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.



ఇప్పటికే విడుదల చేసిన ట్రైలర్‌కు అద్భుతమైన స్పందన వస్తోంది. మరికొన్ని గంటల్లో సినిమా థియేటర్లలో సందడి చేయనున్న నేపథ్యంలో పలు ప్రాంతాల్లో ప్రీమియర్స్ సందడి చేసేందుకు రెడీ అవుతున్నాయి.అయితే నైజాం మూవీ లవర్స్‌కు నిరాశ కలిగించే వార్త ఒకటి బయటకు వచ్చింది. ఈ చిత్రాన్ని నైజాంలో పంపిణీ చేస్తున్న మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ ఎల్‌ఎల్‌పీ నైజాంలో ఈ సాయంత్రం ఎలాంటి ప్రీమియర్స్ లేవని ప్రకటించింది. కాంతార చాప్టర్ 1 ఫస్ట్ షో రేపు ఉదయం 7:45 గంటలకు ప్రారంభం కానుందని తెలిపింది. తాజా వార్త కాంతార చాప్టర్ 1ను ముందుగానే చూడాలనుకున్న ప్రేక్షకులకు మాత్రం తీవ్ర నిరాశ కలిగిస్తోంది.ఇదిలా ఉంటే ఏపీలో మాత్రం కాంతార చాప్టర్ 1 ప్రీమియర్స్ నేడు రాత్రి 10 గంటలకు మొదలుకానున్నాయి. భారీ బడ్జెట్‌తో డివైన్, మిథికల్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో రుక్మిణి వసంత్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. జయరామ్, ప్రమోద్ శెట్టి, ప్రకాశ్ తుమినాడ్ , గుల్షన్ దేవయ్య ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.